సంపుటము - III
నెం. 2

7 మార్చి, 1994,
సోమవారము,
(శక సం. 1915,
ఫాల్గుణం 16).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజీ. నెం |
|---|---|---|
| 1. సభా కార్యక్రమము. | .. | 115 |
| 2. ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు. | .. | 119 |
| 3. సభా కార్యక్రమము. | .. | 161 |
| 4. రవాణా శాఖామంత్రి ప్రకటన : ఆటో రిక్షా ఛార్జి పెంపుదల గురించి. | .. | 170 |
| 5. రూలింగు : కర్నూలు లోక్‌సభ ఉపఎన్నిక సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం అందచేసిన వాయిదా తీర్మానంపైన. | .. | 172 |
| 6. ప్రకటన : సభాసమక్షంలో వుంచిన పత్రములు. | .. | 183 |
| 7. రూలింగు : కర్నూలు లోక్‌సభ ఉపఎన్నిక సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం అందచేసిన వాయిదా తీర్మానంపైన. | .. | 183 |
| 8. ప్రకటనలు : (1) ప్రభుత్వ బిల్లులపై బి.ఎ.సి. నిర్ణయం. (2) ఎం.ఎల్.ఎ.ల క్వార్టర్సులో భద్రత రక్షణ చర్యలు గురించి. | .. | 192 |


(తరువాయి 3వ కవరుపై

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1994.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ బి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావ |
| | : | శ్రీ ఎస్. స్మైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ పి. విద్యాసాగర్ |
| | : | శ్రీ బి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పన్నెండవ సమావేశము : పద్నాల్గవ రోజు)

సోమవారము, 7 మార్చి, 1994

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ 9287 (113)·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యమైనది····

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌ను ఒక రెజల్యూషన్ చేయండి· నాకు బాధలేదు· క్వశ్చన్ అవర్ మొదలుపెట్టిన తరువాత రోజు ఇదే తంతు·

శ్రీ కె· విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ కావలయునో లేదో అనేది తమరికి సభ చూస్తేనే తెలుస్తుంది· మేము క్వశ్చన్ అవర్‌ను సీరియస్‌గానే తీసు కుంటున్నాము· అందుకని క్వశ్చన్ అవర్‌కు కూడా 10 నిమిషాల ముందే వచ్చాము· అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీస్ 64 రూల్ క్రింద ఇచ్చాము· రూల్ 63 క్రింద హౌస్ బిజినెస్‌ను అడ్జర్న్ చేసి డిస్‌కస్ చేయడానికి అవకాశం యివ్వమంటున్నాము· కర్నూల్ పార్లమెంట్ బై ఎలక్షన్ అనౌన్స్ చేశాక కూడా ఫస్ట్ సెంట్రల్ ఎలక్షన్ అని వున్నప్పటికి కూడా ముఖ్య మంత్రిగారు ఎలక్షన్ కండక్ట్ రూల్స్‌ను వయొలేట్ చేస్తూ ప్రచారం ప్రారంభించడం, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ విధంగా పబ్లిసిటీ చేయించుకోవడం ఎంతవరకు సబబు? మే 5వ తారీఖున ఎలక్షన్స్ అని శేషన్‌గారు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది· వయొలేషన్ ఆఫ ది రూల్స్ అని పత్రికలలో ఫుల్‌పేజ్ పబ్లిసిటీ ఇచ్చి కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు· ఇది దుర్వినియోగం కాదా?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

మిస్టర్ స్పీకర్:- ఇనాగ్యురేషన్స్ వున్నాయని చెప్పారు. తమరికి క్వశ్చన్ అవర్ మీద ఎంత శ్రద్ధ వున్నది తెలుస్తున్నది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎలక్షన్ మానిఫెస్టోలో స్పష్టంగా వారు చెప్పారు. అధికారాన్ని దుర్వినియోగం చెయ్యనని, ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌ను మిస్‌యూజ్ చెయ్యనని అన్నారు. మరి ఇది ఏమిటి? ఇది రూల్స్‌ను వయొలేట్ చేసినట్లు కాదా? ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు 5వ తారీఖున వస్తే వీరు కాన్సిల్ చేసుకొని వచ్చినది 6వ తారీఖు. దక్కన్ క్రానికల్‌లో స్టేట్‌మెంట్ చూడండి. ప్రచారం ప్రారంభించారు.

మిస్టర్ స్పీకర్:- మీకు మైక్ బంద్‌చేస్తే మైక్ బంద్ అయింది అని అంటారు. జీరో అవర్ తరువాత అంటే వినరు. జీరో అవర్ తరువాత మీరు ఏమి మాట్లాడుతారో మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, ఇదంతా రికార్డులలోకి వెళ్తుందా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ 9287 (113).

Sri D.K. Samarasimha Reddy:- Will it go on records?

Mr. Speaker:- It does not go on record. After question hour I will reply.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు పోదు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రికార్డులలోకి ఎందుకు పోదు?

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగినందుకు. క్వశ్చన్ అవర్ పోతుంది. ఇట్లా రికార్డు లోకి వెళ్లవు. క్వశ్చన్ అవర్ తరువాత మీ అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తీసుకుంటాను అనేది తప్పకుండా రికార్డులలోకి పోతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు మాట్లాడినది రికార్డులలోకి వెళ్లదా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడండి. రికార్డులలోకి వెడుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంతకుముందు ఎన్ని ప్రెసిడెంట్స్ లేవు. అధికారం దుర్వినియోగం చేయవచ్చా?

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను జీరో అవర్ తరువాత తీసుకుంటాను. ఇందులో తప్పులేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ అర్థం చాలా పెద్దది. డిస్కషన్ చేస్తూ పోతారు. ఇక అనవసరంగా దీని మీద ఏమీ రెయిజ్‌చేయవద్దు. జీరో అవర్ తరువాత ఎలౌవ్ చేస్తాను.

**Sri K. Vidyadhara Rao:-** No, Sir. What is meant by adjournment motion?

**Mr. Speaker:-** I will allow anythig after zero-hour. I am asking, requesting and advising all the Hon'ble Members.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు మాట్లాడితే వెడుతుంది. మేము మాట్లాడితే రికార్డుల లోకి వెళ్ళదా?

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇదంతా రికార్డులలోకి వెళ్ళవద్దని సమరసింహారెడ్డిగారు అంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఎంతమంది మాట్లాడుతున్నారో చూడండి. ఎవరన్నా ఒకరు మాట్లాడితే.....

మిస్టర్ స్పీకర్:- ఒక్కరు మాట్లాడే అలవాటు లేదు. అలవాటు పెట్టుకోమనంటే ఇటు ప్రక్క వారు కూడా లేవకూడదు. సభ్యులకు ఒక్కరికి కూడా తెలియదు. నేను రిక్వెస్టింగ్‌గా చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రెసిడెంట్స్ వున్నాయి. (వెయ్యి చూపుతూ)

మిస్టర స్పీకర్:- జీరో అవర్ తరువాత మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య:- చెయ్యి దించమనండి. చెయ్యి విసరడం ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- తప్పు లేదు.

శ్రీ కె. రోశయ్య:- పగలగొట్టడం, మీసాలు మెలివెయ్యడం పద్ధతి కాదు. నేర్చు కోమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అది వారే నేర్పించారు.

శ్రీ కె. రోశయ్య:- మేము చెడ్డవి నేర్పితే నేర్చుకోకండి. మీరు బుద్ధి కౌశల్యం వున్న వారు. చదువుకున్న వాళ్ళు.

మిస్టర్ స్పీకర్:- సమరసింహారెడ్డిగారు లేచి అధ్యక్షా, ఇది రికార్డులలోకి వెడు తుందా అని అడుగుతూనే మరల మొదలు అయింది.

Sri K. Rosaiah:- Sir, the day must start with question-hour. అలాగాకుండా మరొకరకంగా ప్రారంభం అయితే ఇది రికార్డులలోకి వెడుతుందా అని అడగడంలో తప్పు ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు రికార్డులలోకి వెళ్ళదండీ?

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, కె. విద్యాధరరావు, శ్రీ ఎ. మాధవరెడ్డిగారు వారి స్థానములలో నిలబడి మాట్లాడుటకు ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:- మీరు ముగ్గురు లేచే అవసరం లేదు. కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వాళ్ల డైరక్షన్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పే మాట వినండి. జీరో అవర్ అయిన తరువాత డిస్కషన్‌కు ఎలౌవ్‌చేస్తాను. మీరు లేచే పద్ధతి మంచిగా లేదు. ఇక క్వశ్చన్ అవర్ లేదని డిక్లేర్‌చేసి వెడతాను. రూల్ 38 చూడండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- విద్యాధరరావుగారు మాట్లాడింది రికార్డులలోకి వెళ్ళిందా, లేదా? వాళ్ళు డైరెక్షన్ ఇచ్చేది ఏమి పద్ధతి? వాళ్లకు అధికారం వుందా చెప్పండి. విద్యాధరరావుగారికి మైక్ ఇవ్వండి. మాట్లాడుతారు.

మిస్టర్ స్పీకర్:- నేను యివ్వను. How can he ask? How can he demand? వారు మాట్లాడడం లేదు. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడమే అలవాటు అయిపోయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మా అంత క్రమశిక్షణ వాళ్లకు వుంటే బాగుండేది.

(అధికార పక్షంనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్రపంచం అంతా చూస్తున్నది. అనవసరంగా రెయిజ్ చేయకండి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఎలౌ చేస్తాను అని చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మైక్ ఇవ్వండి. క్వశ్చన్ అవర్ ఇప్పుడు లేదని డిక్లేర్‌చేసి వెడతాను.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఎప్పటిదాకో కాదు· ఈ సెషన్ ప్రారంభించాక కూడా చూడండి·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ తరువాత మాట్లాడమని చెబితే మరల మాట్లాడు తున్నారు· ఇది ఎలౌవ్ కాదు అంటే ఎలౌవ్ చేయాలి అంటారు· మీరు మాట్లాడింది ఏ పద్ధతిలో ఎలౌవ్ చేయాలి?

శ్రీ కె· విద్యాధరరావు:- ఛైయిర్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం లేదా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత అన్నప్పుడు మరల మాట్లాడడం ఏమిటి?

Sri K. Vidyadhara Rao:- Sir, I am appealing to you to give me an opportunity to explain to you. There cannot be any direction by the Treasury Benches. I must have an opportunity to bring it to the notice of the Chair. మేము మాట్లాడినది విన్న తరువాత తమరు రూలింగ్ ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత అన్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు అన్నారు· మేము కూర్చున్నాం· మరల గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు అది రికార్డులలోకి వెళ్ళకూడదు అంటే తమరు మరల రూలింగ్ ఇచ్చారు· దాని గురించే ఆందోళన చెందుతున్నాము·

మిస్టర్ స్పీకర్:- రికార్డులలోకి పోదని నేను అనలేదు· జీరో అవర్ తరువాత మాట్లాడిస్తాను అన్నాను· మీరు వినకుంటే నేను ఏమి చేస్తాను·

శ్రీ కె· విద్యాధరరావు:- ఓకే సర్·

## ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

### పడమటి ఖంబంపాడు గ్రామంలో ఇంటి స్థలాల పట్టాలు

113-

*9287- శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):- సాంఘిక సంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలం, పడమటి ఖంబంపాడు గ్రామంలో గత అనేక సంవత్సరాలుగా నివసిస్తున్న 70 పేద కుటుంబాలకు ఇంటిస్థలాలు పట్టాలను ఇవ్వడంలో జరుగుతున్న జాప్యానికిగల కారణాలెవ్వి;

(ఆ) వారికి ఇంటిస్థలాల పట్టాలను త్వరలో యిస్తారా?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కె. రంగారావు):- (అ) అనంతసాగరం మండలం, పడమటి ఖంబంపాడు గ్రామంలోని 433 మరియు 434 సర్వే నెంబర్లలో ఇళ్ళ స్థలాల కోసం శ్రీ కోటి నాగయ్య, మరో 69 మంది ఇతరులు దరఖాస్తుచేసారు. సోమశిల ప్రాజెక్టు క్రింద నిరాశ్రయులైన 50 కుటుంబాలు మాత్రమే ఇళ్ళ స్థలాలు కేటాయింపుకు అర్హులైనవిగా కనుగొనడమయింది. ఈ భూములు ప్రజా పనుల శాఖ అజమాయిషీలో ఉన్నందున, ఈ విషయమై నెల్లూరులోని సోమశిల ప్రాజెక్టు సూపరింటెండింగు ఇంజనీరుకు లేఖ వ్రాయడం జరిగింది.

(ఆ) నెల్లూరులోని సోమశిల ప్రాజెక్టు సూపరింటెండింగు ఇంజనీరు 433 సర్వే నెంబరులో గల 3.00 ఎకరాల విస్తీర్ణపు భూమిని ఇవ్వడానికి అంగీకరించారు. సూపరింటెండింగు ఇంజనీరు అందుబాటు చేసిన భూమినుండి అర్హులైన 50 కుటుంబాలకు ఇళ్ళ పట్టాలను సమకూర్చడమవుతుంది.

1·40 శ్రీ డి. చినమల్లయ్య:- గౌరవ మంత్రివర్యులు విషయాలను అంగీకరించారు.
1· అయితే ఇందులో 69 మంది అని చెప్పారు. అందులో 50 మందే అర్హులు, మిగిలిన వాళ్ళు అనర్హులు అన్నారు. ఏ కారణంగా అనర్హులు అయ్యారు? ఒక ఉదాహరణ ఇస్తాము. శ్రీకాకుళం, విజయనగరం, కరీంనగర్ ఇలా అనేక జిల్లాల్లో ఇళ్ళ పట్టాలు దొరకని వాళ్ళు చాలామంది వున్నారు. ఈ సంవత్సరం చాలా మందికి ఇళ్ళు దొరికే అవకాశాలు వున్నాయి. కనుక యావత్ రాష్ట్రంలో ఇళ్ళ స్థలాలు లేని వారందరికి కూడా ఈ సంవత్సరం ఇళ్ళ స్థలాలు ఇచ్చే ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, 70 మంది అర్జీచేసిన మాట వాస్తవమే. అక్కడ వుండే రెవిన్యూ శాఖవారి వెరిఫికేషన్‌లో 50 మందికి మాత్రమే ఇళ్ళు స్థలాలు యివ్వాలని నిర్ణయించారు. మిగతా వారికి ఇళ్ళ స్థలాలు వున్నాయని వారు నిర్ధారణచేశారు. గౌరవ సభ్యులు చినమల్లయ్యగారు అడిగినట్లు తప్పకుండా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల కుటుంబాలకు ఇళ్ళు స్థలాలు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఆ నిర్ణయం ప్రకారం రాష్ట్రంలో వున్న వారందరికి కూడా సాధ్యమయినంతవరకు 2 లక్షల 50 వేల కుటుంబాలకు ఇళ్ళు స్థలాలు మంజూరుచేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- రాష్ట్రంలో ఇళ్ళ స్థలాల అవసరం వుండి అర్హత కలిగిన లబ్ధిదారుల లిస్టు ప్రభుత్వం దగ్గర వున్నదా? వుంటే వారికి ఎన్ని సంవత్సరాలలో ఇళ్ళ స్థలాలు యిస్తారు?

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద ఎంతమందికి ఇళ్ళ స్థలాలు కావాలనే లిస్టు మాత్రం మా దగ్గర లేదు. 2 లక్షల 50 వేల కుటుంబాలకు

ఈ సంవత్సరం ఆఖరుకు ఇళ్ల స్థలాలు యివ్వాలనే ప్రభుత్వ నిర్ణయం. ఆ ప్రకారం ఎవ్వరయితే ఇళ్ల స్థలాలు కావాలని ధరఖాస్తు చేస్తారో వారికి వెరిఫై చేసి అర్హత కలిగిన వారికి అందరికి ఇళ్ల స్థలాలు యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:— రిలవెంట్ ఏమిటంటే ప్రభుత్వం ఇప్పటికయినా ఒక మాస్టర్ ప్లాన్ అనేది ప్రతి అంశం మీద వుంచుకోవలసిన అవసరం వుంటుంది. ఇప్పటికయినా రాష్ట్ర మొత్తం మీద ఇళ్ల స్థలాలు లేని అర్హతకలిగిన లబ్దిదారుల లిస్టు తయారుచేస్తారా?

శ్రీ కె. రంగారావు:— అధ్యక్షా, ఆ ఆదేశాలు కూడా అధికారులకు ఇస్తాము. 2 లక్షల 50 వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు యివ్వాలని నిర్ణయించేశాం. బహుశ రాష్ట్రంలో అర్హత కలిగిన వారు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. ఒకవేళ ఎవ్వరయినా ఇళ్ల స్థలాలు కావలసిన వారు మిగిలి వుంటే వారి లిస్టు కూడా తయారుచేస్తాము.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్):— రాష్ట్రం మొత్తం మీద ఒకసారి ఇళ్ల స్థలాలు ఇచ్చిన తరువాత రెండవసారి ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదనే నిబంధన వున్నది. ఆ నిబంధనను ప్రభుత్వం సడలిస్తుందా?

శ్రీ కె. రంగారావు:— అధ్యక్షా, మొట్టమదట ఆ నిబంధన వున్న మాట నిజమే. కానీ ఆ జి.ఓ.ను రిలాక్స్ చేస్తూ త్వరలో ఆదేశాలు వెడుతున్నాయి. ప్రియారిటీ ఫర్ ఫస్టు ఎక్విజేషన్ అనే సమస్య వుండదు. అర్హత కలిగిన వారందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం వున్నది.

## చెరువుఅన్నారంలోని సీతారామస్వామి దేవాలయ భూములు

114—

*8547— శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, చెరువుఅన్నారంలోని సీతారామ స్వామి దేవాలయానికి చెందిన భూములను ప్రస్తుతం అధీనంలో కలిగియున్న వ్యక్తి పేరేమి;

(ఆ) ఆ భూములను అమ్మివేసి, సదరు మొత్తాన్ని దేవాలయ పూజలు నిర్వర్తించేందుకు బ్యాంకులో డిపాజిట్‌చేసే ప్రతిపాదన ఏదైనా కలదా?

దేవాదాయ శాఖామంత్రి (శ్రీ కె. యానాదిరెడ్డి):— (అ) ఈ భూములు ఏ వ్యక్తి స్వాధీనంలోను లేవు.

(ఆ) ప్రస్తుతం అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రతిపాదన అంటే ఆ భూమి కొన్నేళ్ళుగా బీడుగా వున్నది. గుడి కూడా పడావుగా ఉన్నది. అందుకని ఆ భూములను వేలం వేసి అయినా అక్కడ పూజారికి కొంత డబ్బు ఇస్తే నిత్యకైంకర్యాల నిర్వహణకు అవకాశం వుంటుంది. గ్రామస్థులు నా దృష్టికి తెచ్చినది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆ విధంగా చేస్తారా?

శ్రీ కె. యానాదిరెడ్డి:- గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారి ప్రతిపాదనను వెంటనే అమలుజరిపే దానికి ప్రయత్నం చేస్తాను.

## నర్సింగ్ హోమ్‌లలో అర్హతలులేని సిబ్బంది

115-

*9066- శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ - సికిందరాబాద్ జంట నగరాలలోని పెక్కు నర్సింగ్‌హోమ్‌లలో అతితక్కువ వేతనాలపై అర్హతలులేని నర్సులు, సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బందిని నియమించిన విషయం వాస్తవమేనా;

(ఆ) మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగించే అట్టి అనుచిత చర్యలను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలెవ్వి?

ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) అవునండీ. కొన్ని నర్సింగ్‌హోమ్‌లు అర్హతకలిగిన నర్సులు/టెక్నిషియన్లను నియమించుకోవడం లేదు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన/సవరించిన కనీసపు వేతనాల రేట్లనుకూడా చెల్లించడం లేదు.

(ఆ) ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగుహోమ్‌లపై ప్రభుత్వ నియంత్రణ క్రమబద్ధీకరణకు వీలుకలిగించే ఎటువంటి చట్టం ప్రస్తుతం లేదు. కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్లు ప్రతి ఒక ఎస్టాబ్లిష్‌మెంట్‌ను సందర్శించి, చట్టం క్రింద నిర్ణయించినట్లు కనీసవేతనాలను చెల్లించనటువంటి యాజమాన్యలపై అధికారులకు క్లెయిమ్ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు చెప్పినట్లుగా ప్రయివేట్ నర్సింగ్‌హోమ్‌లలో నర్సులను, టెక్నీయిషన్స్‌ను శిక్షణ పొందని వారిని నియమించుకునేటప్పుడు చట్టం లేదని చెప్పారు. దీనివలన ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది. శిక్షణ లేకపోవడంవల్ల, ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంవల్ల విపరీతంగా పరీక్షలు చేసుకునే వారినుంచి లెక్క లేకుండా డబ్బులు వసూలుచేస్తున్నారు. ఎలాంటి

చట్టం లేకపోవడంవలన నిర్సంగ్‌హోమ్‌లలో చేరే రోగులకు రక రకాలైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికయినా ఈ నియామకాలపైన కానీ లేకపోతే ఫీజుల గురించి కానీ ప్రభుత్వం ఒక చట్టం చేయబోతున్నదా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను జవాబులోనే చెప్పాను. ఇప్పటివరకు అలాంటి చట్టం లేదు. కానీ కోదండరెడ్డిగారు చెప్పిన వాదనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎలాంటి నిబంధన లేనందువల్ల హాస్పటల్ అనే పేరుతో లేదా ఆపరేషన్ థియేటర్ పేరుతో వసూలుచేసే దాని మీద, నియామకాల మీద కంట్రోల్ చేసే అవకాశం లేదు. లేబర్ డిపార్ట్‌మెంట్ కూడా అక్కడి నియమింపబడిన టెక్నీషియన్స్, నర్సులకు కనీసపు వేతనాలు ఇస్తున్నారా లేదా అనేది చూసేంతవరకేతప్ప ఆపరేషన్ థియేటర్స్ సక్రమంగా వున్నవా, లేదా, దానికి వుండే మినిమమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్నదా, లేదా అనేది చూసే అవకాశం మనకు లేదు. కోదండరెడ్డిగారు చెప్పిన సూచనను మనసులో పెట్టుకుని ఆలోచన చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఏ నియంత్రణ లేదు, చట్టం లేదనేది బాగానే వున్నది. వాళ్ళు క్వాలిఫైడ్ కాకపోతే ఆ పనులు చేసినప్పుడు ప్రజలు మోసపోయే అవకాశం వున్నది. ప్రభుత్వం ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఒక చట్టాన్ని తీసుకువస్తుందా? కనీస అర్హత వున్న వారినే పెట్టుకోవాలనే రూల్ తీసుకువస్తారా? వారికి కనీస వేతనం యివ్వడం లేదు. కనీస వేతన చట్టం స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి లేబర్ డిపార్ట్‌మెంట్ పూనుకుంటుందా? ఏ నియంత్రణా లేకపోవడంవలన ఎంత మందిని చంపినా ఫరవాలేదనే అర్థంవస్తుంది. ఇప్పటికే చాలా మంది చనిపోయారు. అసలు మన జనానికి కోర్టుకు వెళ్ళే అలవాటు లేదు. అది ఇంకా రాలేదు. ఆ ఎవేర్‌నెస్ రావాలంటే కోర్టుకు వెళ్ళాలి. వాళ్ళపైన సాధించే అవకాశం వున్నది. అందుకని ఒక నియంత్రణ తీసుకువచ్చే చట్టాన్ని చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, క్వశ్చన్, ఆన్సర్‌లో జవాబు వచ్చే అంశం కాదు. నేను ప్రతిపక్ష పార్టీల వారిని ప్రభుత్వపక్షంలో ఆశక్తి కలిగిన వారిని ఈ శాసనసభ సమావేశం ముగిసేలోపల ఒకసారి పిలిచి అవసరం అయితే ఎక్రాస్‌ది టేబుల్ చర్చిస్తాము. అవసరం అయితే ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ రిప్రజెంటేటివ్స్‌ను కూడా పిలిచి వారి సలహాలు కూడా తీసుకుందాము. నియంత్రణ తీసుకురావాలనే సదుద్దేశంతో ఆలోచించినా ఎఫెక్ట్ అయ్యే వాళ్ళు కొంత వ్యతిరేకించే అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కొందరు వ్యతిరేకించే అవకాశాన్ని చూస్తే రోగులు నష్టపోయే అవకాశం వున్నది. మనం వాళ్ళను పెట్టుకోవద్దని అనడం లేదు. అర్హత వున్న వారిని పెట్టుకోమని అనడం తప్పు.

శ్రీ కె. రోశయ్య:– ఆ మాట చెప్పడానికే ఇంతవరకు అధికారం లేదు. దానిని సంక్రమింప చేసుకోడానికే చట్టం తేవాలి. దానికి కావలసిన పూర్వాపరాలు ఆలోచించడానికి గౌరవ సభ్యులందరి సలహాలు తీసుకుందాము.

## హైదరాబాదునగరంలో భవనాలు నిటారుగా పెరుగుటల

116—

*9081—సర్వశ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరంలో భవనాలు నిటారుగా పెరుగుటవలన వాటి చుట్టుప్రక్కల నివశిస్తున్నవారికి నీటిసరఫరా, పారిశుద్యం, కాలుష్యం మున్నగు అంశాల విషయంలో అమిత ఇబ్బంది కలుగుచున్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) పట్టణీకరణపై జాతీయ కమీషను వివిధ నగరాలకు సిఫారసుచేసిన ఎఫ్.ఎస్.ఐ. రేటు ఎంత; భారతదేశంలోని పెద్ద నగరాలలో ప్రస్తుతం అమలులోనున్న ఎఫ్.ఎస్.ఐ. రేటు ఎంత; మన రాష్ట్రంలో ప్రస్తుతం అమలులోనున్న ఎఫ్.ఎస్.ఐ. రేటు ఎంత;

(ఇ) ప్రస్తుతం అమలులోనున్న ఎఫ్.ఎస్.ఐ. నుండి ఇప్పటివరకు ఇచ్చిన మినహాయింపులు ఎన్ని;

(ఈ) కమీషను సిఫారసుచేసిన 1:1 ఎఫ్.ఎస్.ఐ.ని అమలుచేయడానికి ప్రభుత్వం యోచించుచున్నదా; లేనిచో, అందుకుగల కారణములేవి?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి) :— (అ) అసౌకర్యం కలిగిస్తున్న కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

(ఆ) వివరణ సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఇ) 18 కేసులలో ఎఫ్.ఎస్.ఐ. ప్రమాణాలను సడలించడమయింది. వ్యక్తిగత ఇళ్ళు, అపార్ట్‌మెంట్లు, పలు అంతస్తుల భవనాల విషయంలో మంజూరుచేసిన సడలింపుల వివరాలను సంవత్సరంవారీగా తెలియచేసే వివరణ సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఈ) లేదండీ, పట్టణీకరణపై జాతీయ కమీషను 1:1.5 దామాషాలో అంతస్తుల నిర్మించడానికి పరిమితిని సూచించింది. కాని 1:1 దామాషాలోకాదు. ఈ విషయంలో ఏర్పాటుచేసిన మంత్రిమండలి ఉపసంఘం వివిధ రాష్ట్రంలో అమలులోనున్న ఎఫ్.ఎస్.ఐ. ప్రమాణాలను అధ్యయనం చేసినతరువాత, 1992 సంవత్సరంలో ప్రస్తుత ఎఫ్.ఎస్.ఐ. నిబంధనలను అమలుపర్చడం జరిగింది. పట్టణ నిర్మాణం, మౌలిక అవసరాల మధ్య అసమానతలను తగ్గించేందుకు ప్రస్తుత అభివృద్ధి తీరును లభ్యమవుతున్న మౌలిక సదుపాయాలను దృష్టిలో వుంచుకొని, హేతుబద్ధంగాను, శాస్త్రీయ దృక్పధంతోను, భవనాల సాంద్రతను క్రమబద్ధం చేసే ఉద్దేశ్యంతో ప్రస్తుత ఎఫ్.ఎస్.ఐ. ప్రమాణాలను నిర్ణయించడమయింది.

శాసనసభ్యుడు శ్రీ టి· రాజేశ్వరరావు అడిగిన శాసనసభ ప్రశ్న నెం· 9081··

పట్టణీకరణపై జాతీయ కమీషన్ సిఫార్సు చేసిన ఎఫ్·ఎస్·ఐ·ను తెలియచేసే వివరణ, దేశంలో పెద్ద నగరాలలో అమలులోవున్న ఎఫ్·ఎస్·ఐ·, మనరాష్ట్రంలో కొనసాగుతున్న ఎఫ్·ఎస్·ఐ· వివరాలు:

| వివిధ నగరాలకోసం పట్టణీకరణపై కమీషను సిఫార్సుచేసిన ఎఫ్·ఎస్·ఐ· | వివిధ నగరాలలో అమలులోనున్న ఎఫ్·ఎస్·ఐ· | |
|---|---|---|
| | నగరం | ఎఫ్·ఎస్·ఐ· రేంజీ |
| (1) | (2) | (3) |
| 1·50 మించరాదు | ఢిల్లీ | 0·83 నుండి 1·50 వరకు (2·00 కన్నాట్ ప్లేస్, బహదూర్ షా జఫర్ మార్గ్ మొదలయిన ప్రాంతాలు) |
| | బెంగుళూరు | 0·75 నుండి 1·75వరకు (ప్రత్యేకంగా అభివృద్ధి చెందిన జోన్లు, బెంగుళూరు నిబంధనలు 3·50 వరకు ఎక్కువగా అనుమతిస్తున్నారు) |
| | కలకత్తా | 1·50 నుండి 3·00 |
| | బొంబాయి | 0·50 నుండి 1·33 |
| | మద్రాసు | 1·25 నుండి 1·75 |
| | పూనె | 0·60 నుండి 1·50 |
| | అహ్మదాబాదు | 1·00 నుండి 1·50 |
| | హైదరాబాదు | 1·00 నుండి 1·75 |

## 2వ అనుబంధం

వ్యక్తిగత ఇళ్ళు/అపార్ట్‌మెంట్లు/పలు అంతస్తుల భవనాల విషయంలో మంజూరు అయి అమలులోవున్న ఎఫ్·ఎస్·ఐ·ల సడలింపులను తెలియచేసే వివరణ:

| సంవత్సరం | వ్యక్తిగత ఇళ్ళు | అపార్టుమెంట్లు/పలు అంతస్తుల భవనాలు |
|---|---|---|
| 1992 6·2·92 నుండి 31·12·1992 | 9 | 6 |

| సంవత్సరం | వ్యక్తిగత ఇళ్ళు | అపార్టుమెంట్లు/పలు అంతస్థుల భవనాలు |
|---|---|---|
| 1993 | — | 2 |
| 1994 | — | 1 |

8.50 ఉ. శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అసౌకర్యం కలిగిస్తున్న కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయన్నారు. ఎన్ని కేసులు బుక్‌చేశారు? వాటిపై ఏ చర్యలు తీసుకున్నారు? ఎగ్జెంప్షన్ ఇచ్చిన వాటి గురించి పూర్తి వివరాలు ఇవ్వలేదు. కేవలం నెంబర్లు మాత్రమే ఇచ్చారు. కేవలం డబ్బున్న వారికి, ఎక్కువ మొత్తాలలో ముట్టచెప్పిన వారికే, ప్రభుత్వానికి అతి సన్నిహితంగా ఉన్న వారికి మాత్రమే ఇచ్చారు. మొత్తం ఎగ్జెంప్షన్ ఇవ్వబడిన వారి పేర్లు చెబుతారా? తెలుగుదేశం పార్టీ అధికారాన్ని కోల్పోయిన తరువాత ఈ ప్రభుత్వం 12 జి.ఓ. లను సుమారుగా ఇచ్చి ఈ రాష్ట్రంలో కానీ జంటనగరాలలో కానీ బిల్డర్స్‌ను కన్‌ఫ్యూజ్ చేసిన మాట వాస్తవమా? జి.ఓ.ఎంఎస్.నెం.261, 262, 264 తేదీ 8.4.93 ఇచ్చి అవి అమలులోకి రాకముందే — ఇంతవరకూ కూడా రాలేదు కానీ పేపర్‌లో మాత్రం వాటిని పబ్లిష్ చేసారు. అవి అమలులోకి మాత్రం రాలేదు. అమలుకు రాని మాట వాస్తవమా? ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి పరస్పర విరుద్ధంగా ఉన్న జి.ఓ.ల ఫలితంగా ఈనాడు రాష్ట్రంలో ఇళ్ళు కట్టుకునే వారికి ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ రూ. 2,000 అయితే ప్లాట్ కొన్న వారికి రూ. 12 వేలు కట్టాలి. వాటర్ కనెక్షన్‌కు ఇళ్ళు కట్టుకున్న వారికి రూ. 700 అయితే ప్లాట్ వారికి రూ. 25 వేలు. అంటే ఇళ్ళు కట్టుకుంటే సుఖం. ఇంత విపరీతంగా ఛార్జెస్‌ను పెంచడం అంటే ప్లాట్స్ కొనుక్కునే వారిని డిస్కరేజ్ చెయ్యడం, బిల్డర్స్‌ను డిస్‌కరేజ్ చెయ్యడం కోసం, సామాన్య ప్రజలకు ఇన్‌కన్వీనియెన్స్ కలిగించడం కోసం అన్న మాట వాస్తవం కాదా? కనుక సమగ్రంగా ఆలోచించి, సామాన్యుడికి సహాయంగా ఉండే విధంగా, అవినీతి తప్పే విధంగా ఉన్నత స్థాయి సమావేశం ద్వారా కాంప్రెహెన్సివ్ జి.ఓ.లను ఇస్తారా, ఇప్పుడిచ్చిన జి.ఓ.లను క్యాన్సిల్ చేసి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:— ఇంతకు ముందున్న పద్ధతి శాస్త్రీయ పద్ధతిగా లేదు. 1992లో జి.ఓ.ఎంఎస్.నెం.75, ఎం.ఎ. ప్రకారంగా, కేర్‌ఫుల్ ఎగ్జామినేషన్ చేసి, ఒక ఎఫ్.ఎస్.ఐ. స్టాండర్డ్‌ని నియమించాలని కేబినెట్ సబ్ కమిటీని నియమించడం జరిగింది. దాదాపు మూడు, నాలుగు మాసాలు ఈ సబ్ కమిటీ వివరంగా ఇతర రాష్ట్రాలలో నెలకొల్పబడిన అంశాలను దృష్టిలో పెట్టుకుని — ముఖ్యంగా బెంగుళూరు పట్టణాన్ని ఒక స్టాండర్డ్‌గా తీసుకుని, కేర్‌ఫుల్ ఎగ్జామినేషన్ తరువాత ఎఫ్.ఎస్.ఐ. స్టాండర్డ్‌ని అమెండ్

చేశాము· In order to have a rational and scientific approach for regulating densities with reference to the existing state of development on one side and the available facility on the other to minimise the mis-match between urban construction and infrastructure requirements. దీనికి కారణం ఏమంటే విద్యాసాగర రావుగారు అడిగిన దానిలో మొదట 'ఎ' ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను· అసౌకర్యం కలిగివున్న కేసులు మా దృష్టికి వచ్చాయి అన్నాను· అంటే ఇన్‌కన్వీనియెన్సెస్ ఎప్పుడు మా నోటీసుకు వచ్చాయంటే, 'దీని తరువాత' – అంటే ముందే కొన్ని శాంక్షన్స్ చేశాము· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కలుగచెయ్యకపోయాము· డ్రయినేజ్ కనెక్షన్స్, వాటర్, ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ మీదకు ఎక్కించి దానిలో, ఓపెన్ స్పేస్ ఎంత ఉండాలి అనే దానిలో అంత ఉంచకపోవడము, ఇటువంటివి చిన్నా, పెద్దా సమస్యలున్నాయి· కొన్ని పర్మిషన్స్ ఇచ్చిన తరువాత, ఈ ఇన్‌కన్వీనియెన్సెస్ మా దృష్టికి వచ్చినప్పుడు, వాటిని దూరం చెయ్యాలనే దృష్టిలో 1992లో ఒక క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి, దాన్ని సమగ్రంగా విచారణచేసి, ఇతర రాష్ట్రాలలో నెలకొల్పబడిన ఎఫ్·ఎస్·ఐ· ప్రమాణాలు కానీ, రేషనల్ అండ్ స్కైంటిఫిక్ స్టాండర్డ్స్‌ను ఎఫ్·ఎస్·ఐ·కి హై రైజ్డ్ బిల్డింగ్స్ విషయంలో ఏం చెయ్యాలనేది జీ·ఓ· రూపంలో ఇవ్వడం జరిగింది· There is a difference between high-rised buildings and flats and group housing and complex buildings. ఫ్లాట్స్ కానీ గ్రూప్ హవుసింగ్ కానీ, కాంప్లెక్స్ బిల్డింగ్స్ కానీ – హై రైజ్డ్ బిల్డింగ్ డెఫినిషన్ ఏమంటే స్టిల్ట్ పార్కింగ్ మీద 17·5 మీటర్స్ హైట్ వరకూ పర్మిషన్ ఉంది· 17·5 మీటర్లకు మించి పోతే రిలాక్సేషన్ వస్తుంది· స్టిల్ట్ లేకుండా కడితే 15 మీటర్ల వరకూ పర్మిషన్ ఇచ్చాము· దానికి రిలాక్సేషన్ కావాలంటే గవర్నమెంట్‌కు రాయాలి· గవర్నమెంట్‌కు వచ్చినప్పుడు ప్లాట్స్ వైజ్ విధిగా 2000 స్క్వేర్ మీటర్స్ ఉండాలి, ఫ్రంటేజ్ 24 మీటర్లు ఉండాలి· ఎప్రోచ్ రోడ్డు 40 ఫీట్స్ లేదా 12 మీటర్స్‌కంటే తక్కువ ఉండరాదు· ఒక కమిటీ ఉంది· దీనిలో మెంబర్స్ ఎవరుంటారంటే Structural design and plans of the multi-storied buildings have to be approved by a Committee consisting of Chief Engineer/Municipal Corporation of Hyderabad, Chief Engineer/, Hyderabad Urban Development Authority, Chief City Planner/ Municipal Corporation of Hyderabad, Director/Town and Country Planning, Chairman of Regional Chapter of Indian Institute of Architects, Chief City Planner of Hyderabad Urban Development Authority and also Chief Engineer/Hyderabad Metropolitan Water Supply and Sewerages Board. వందరితో మాట్లాడి, స్ట్రక్చరల్ డిజైన్స్ అప్రూవ్‌కావాలి· దాని కంటే ముందు, ఎత్తుగా ఉండే బిల్డింగ్స్‌లో ఎప్పుడైనా ఫైర్ యాక్సిడెంట్ జరిగినపుడు, మంటలను ఆర్పడానికి ఫైర్ ఎక్సిటింగ్విషర్స్ పెట్టే దానికి Fire Protection and Fire Fighting shall be submitted to the Director of Fire Services for their clerance before the

9·00 ఉ·

building Plans are approved. ఈ విధంగా నిబంధనలున్నాయి. ఇప్పుడు దీంట్లో రిలాక్సేషన్ ఇవ్వడానికి కూడ.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, మమ్మల్ని మంత్రిగారు......

మిస్టర్ స్పీకర్:- మీరు ఆరు ప్రశ్నలు వేసినపుడు ఆన్సర్ ఇవ్వాలి కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ మంత్రిగారు ఇంతకుముందు మమ్మల్ని ఎం.సి.హెచ్. ఆఫీసుకు తీసుకొనివెళ్లారు. ఇప్పుడు ఈ ఆరు ప్రశ్నలకు సమగ్రమైన జవాబు ఇవ్వాలనే తపన ఆయనకు ఉన్నందుకు ధన్యవాదాలు. మేము చెప్పేది ఏమిటంటే, కమిటీ వేసిన తరువాత, కమిటీ ఇచ్చినటువంటి జి.ఓ.లు కన్ఫ్యూజ్‌గా ఉన్నాయని మళ్లీ జి.ఓ.లు ఇచ్చారు. మళ్లీ ఇచ్చిన జి.ఓ.లు బయటకు రాకముందే, పేపర్లో పబ్లిష్ అయ్యాయి. వాటిని తరువాత విత్‌డ్రాచేసుకొన్నారు. ఈ విధంగా 20 జి.ఓ.లు దాకా తీసి, మీకు మీరే ఖండించుకొంటున్నారు. దీనికి ఒక సమగ్రమైన పద్ధతి అవలంభిస్తారా? ఇవి జరిగిన పొరపాట్లు కావా? Let him confine only to this subject. No, if he want to read out all these G.O.s.... రెండు, మూడు రోజులు కావాలి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- అధ్యక్షా,.... If you are not particular of hearing about the details.....

Sri Ch. Vidyasagar Rao:- I request the Honourable Minister to give specific answers. There are ambiguities. You have yourself stopped the G.O. What is the reason?

Sri M. Narsimha Reddy:- I don't have any objection in giving you specific answer. If you want the specific answer, I am ready to give specific answer.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సమగ్రమైన జవాబు ఇవ్వమనండి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- సమగ్రమైన జవాబే ఇస్తాను.

మిస్టర్ స్పీకర్:- జస్ట్ ఏ మినిట్.... విద్యాసాగరరావుగారు మీరు దీనిని. ఈ విధంగా అడుగుతూ వెళ్లితే, మిగతా క్వశ్చన్స్ రావు......

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- లేదు లేదు అధ్యక్షా. ఐ కుడ్ అండర్‌స్టాండ్ హిస్ క్వశ్చన్. వారు ఏమంటున్నారు అంటే, అయ్యా, జీ.ఓ. తీసిన తరువాత, బిల్డర్స్‌కు ఇబ్బందులు కలిగాయి. మళ్లీ తరువాత ఒక జీ.ఓ. తీస్సి వాళ్లను కన్ఫ్యూజ్‌లో పెట్టారు. ఇప్పుడు మళ్లీ ఏది అయితే జి.ఓ. తీసారో, దానిని అమలుపరచాలని వారు చెప్పారు. నేను

దానికి సమాధానం చెప్పుతాను· పలుసార్లు ఇక్కడినే కాదు, విజయవాడలో, విశాఖపట్నంలో కూడ మేము బిల్డర్సు కాన్ఫరెన్స్ పెట్టి వారి ఇబ్బందులు తెలుసు కొన్నాం· వారు ఏది అయితే కన్‌ఫ్యూజ్ అని చెప్పారో, ఆ బిల్డర్సు ఇబ్బందులు తెలుసుకొని, తరువాత మళ్ళీ ఒక జి·ఓ· ఇష్యూ చేశాం· ఆ జి·ఓ· నెంబరు 356, ఎం· అండ్ ఏ· తేది 28·5·1993· దాని ద్వారా ఒక అప్పెలేట్ కమిటీ కాన్‌స్ట్యూట్ చేయడం జరిగింది· దానివల్ల బిల్డర్సుకు అనుకూలంగా ఉండేటట్లు ఒక జి·ఓ· ఇష్యూచేసాము· దాని తరువాత కూడ మళ్ళీ బిల్డర్సు మా దగ్గరకు వచ్చారు· అయ్యా అవి కూడ మాకు అనుకూలంగా లేవని చెప్పడంతో, మళ్ళీ వారందరితో ఒక మీటింగ్ పెట్టాం· మొన్ననే నా దగ్గరకు ఫైలు వచ్చింది· ఈ అసెంబ్లీ సమావేశాలవల్ల నేను ఆ ఫైలును వివరంగా చూడలేదు· వీల్కైనంతవరకు సవరణలుచేసి, బిల్డర్సుకు అనుకూలంగానే కాకుండా, దానితోబాటు నేషనల్ బిల్డింగ్ రూల్స్‌ను దిక్కరించ కుండా·····

Sri Ch. Vidyasagar Rao:- I am not pleading the cases of Builders. The Minister is under the confusion. We are pleading the cases of the Builders; why you are giving this contradictory G.O.s.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు మీరు అంతా ఇక్కడ అడగకుండా, మినిస్టర్ ఛాంబర్స్‌లో డిస్కస్ చేస్తే బాగుంటుంది·

Sri M. Narasimha Reddy:- I am telling the cases of violation. ఎందుకంటే, బిల్డింగ్ యాక్టివిటీ ఎన్‌కరేజ్ చేయడానికి, దానితోబాటు మన రాష్ట్రంలో, మన సిటీలో·····

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు నేను చెప్పిన సొల్యూషన్‌కు ఒప్పుకోండి· మంత్రిగారి ఛాంబర్‌లో డిస్కస్ చేస్తే పోయేది ఏమిటి?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:- ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఇబ్బందులు మొదలయినవి అన్నీ తెలుసుకొని ఒక సమగ్రమైన విధానం గురించి బిల్డర్సుతో మాట్లాడి, నేషనల్ బిల్డింగ్ రూల్స్‌ను కూడ ఉల్లంఘించకుండా, బిల్డర్సుకు కూడ అనుకూలత ఉండే విధంగా మేము కార్యక్రమాలు రూపొందిస్తున్నాం·

మిస్టర్ స్పీకర్:- నర్సింహారెడ్డిగారు వారు అడిగిన ఆరు, ఏడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే ఎక్కువ టైమ్ తీసుకొంటుంది· ఛాంబర్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను పిలుచుకొని, మీరు ఎందుకు డిస్కస్ చేయరు? ఇప్పటికే 9·30 అయిపోయింది·

---

Sri M. Narsimha Reddy:- I will circulate the entire information in all these 18 cases with the names and......

ఏయే పరిస్థితులలో వారికి ఇవ్వడం జరిగింది చెప్పుతాను. వాస్తు సరిగా లేదని చెప్పి కొందరు వస్తూ ఉంటారు. ఈ 18 కేసులలో 9 ఇండివిడ్యుయల్ కేసులున్నాయి. 0.3, 0.4 మరియు 0.5 అటువంటి కొన్ని కేసులలో ఇచ్చాం. ఒక 9 కేసులలో మాత్రం మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌లలో 9 కేసులలో ఇండివిడ్యుయల్ కేసులలో ఇచ్చాం. I will circulate the list to all the Floor Leaders in which cases we have given relaxations along with the names and along with the particulars. There is no question of hiding it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— నో.... నో..... మై క్వశ్చన్ యీజ్...

మిస్టర్ స్పీకర్:— మీరు ఎందుకు ఇంత టైమ్ తీసుకొంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, హాస్పిటల్‌కు సంబంధించి అడిగితే రోశయ్యగారు మమ్మల్ని హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళి అక్కడ సమావేశం పెడతామంటారు. వీరు ఏమో మున్సిపల్ ఆఫీస్ అంటారు. ఈ విధంగా సమావేశాలు పెడితే సరిపోయేది కాదు. ఒక కమిటీని వేయండని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:- You can suggest in the Chamber. ఇప్పుడు ఈ సమయాన్ని ఎందుకు పోగొడుతున్నారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సమావేశాలన్నీ ఛాంబర్స్‌లో జరిగితే, ఇక్కడ ఇక ప్రశ్నలు, జవాబులే ఉండవు అధ్యక్షా. కమిటీ ఇచ్చిన జీ.ఓ.లకు భిన్నంగా ప్రభుత్వం మరొక జీ.ఓ. ఇచ్చింది. అది పేపర్స్‌లో పబ్లిష్ అవుతాయి కాని అమలుకావు. ఈ విధంగా కన్‌ఫ్యూజన్‌లో పడిపోయి, కాంట్రాడిక్టరీగా 12 జి.ఓ.లు ఇచ్చారు. కాబట్టి అధ్యక్షా, ఈనాడు కన్‌స్యూమర్స్‌కు ఈ బిల్డింగ్ యాక్టివిటీ వల్ల అసౌకర్యం కలుగకుండా ఉండటానికి ఒక కమిటీని ఏర్పాటుచేయండి అఫీషియల్‌గా. దాంటో ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌ను ఇన్వైట్ చేసి ఒక సమగ్రమైన జీ.ఓ. ఇవ్వడానికి సమగ్రమైన ఒక పద్ధతిని అవలంభించండి అని అడుగుతున్నాను. అదే విధంగా ఇంకొక సమాధానం చెప్పాలి. ఈ రాష్ట్రంలో, హైదరాబాద్‌లో స్వంత ఇండ్లు కట్టుకొనే వారు వాటర్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఎలక్ట్రికల్ కనెక్షన్ను కోసం చెల్లించే ఛార్జీలు వేరేగా ఉన్నాయి. ఫ్లాట్ కొన్న వాళ్ళు మాత్రం పది రెట్లు కట్టవలసి వస్తున్నది. దానికి కారనం ఏమిటి? అధ్యక్షా, స్వంత ఇల్లు కొన్నవాడు కనెక్షన్నుకొరకు రెండు వేల రూపాయలు కడితే, ఫ్లాట్ కొన్నవాడు 10 వేల రూపాయలు ఎందుకు కట్టాలి?

మిస్టర్ స్పీకర్:— ఐ హావ్ ఆల్‌రెడీ సెడ్.... ఇక్కడ డిస్కస్ చేయకుండా, మీరు స్పెంటిఫిక్ అప్రోచ్ గురించి ఛాంబర్స్‌లో డిస్కస్ చేయండి.

Sri Ch. Vidyasagar Rao:- If the Honourable Minister is ready to constitute a Committee....

మిస్టర్ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్ పిలిచి చేద్దామని చెప్పారు కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఫ్లోర్ లీడర్స్ గురించి కాదు సార్, అఫీషియల్స్‌తో ఒక కమిటీ వేయమని అడుగుతున్నాను. ఎందుకంటే, అఫీషియల్‌గా జి.ఒ.లు క్యారీ అవుట్ చేయరు. ఇంతకుముందు వున్న కమిటీ విఫలమయిపోయింది. ఆ కమిటీ ఇచ్చిన జి.ఓ.ను రద్దుచేసి మళ్ళీ జి.ఓ. ఇచ్చారు. కాబట్టి అఫీషియల్స్‌తో ఒక కమిటీ ఏర్పాటుచేసి, దాంట్లో ఆ పార్టీస్‌ను ఇన్‌వైట్‌చేస్తే, ఒక సమగ్రమైన అవగాహన కలుగుతుంది. మనం ఒక జి.ఒ. ఇస్యూచేసేందుకు అవకాశం కలుగుతుంది. దానితో కన్‌ఫ్యూజ్ అయిపోతుంది సార్. Then we can go to the another question if Honourable Minister assures us.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. గతంలో ఒక హౌస్ కమిటీ వేయడం జరిగింది. అందులో గౌరవ శాసన సభ్యులు విద్యాసాగరరావుగారు చెప్పిన అంశాలన్నీ వున్నాయి. దానికి మైసూరారెడ్డిగారు ఛైర్మన్‌గాను, బద్దం బాల్‌రెడ్డి, ఎనమల రామకృష్ణుడు సభ్యులుగా వున్నారు. ఆ కమిటీ దేశంలోని అన్ని రాష్ట్రాలను తిరిగి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక సూచన చేయడం జరిగింది. మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ కాని, హై రేయిజ్డ్ బిల్డింగ్స్ కానివ్వండి, లేకపోతే పర్మిషన్లు ఇచ్చే విషయంలో కానివ్వండి, అన్‌ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ కానివ్వండి వాటి అన్నింటి గురించి ఆ కమిటీ సూచనలు చేసింది. ఎంతో డబ్బు ఖర్చు అయింది. ఆ హౌస్ కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొంటే ఈ ఇబ్బందులురావు. అందువల్ల నేను తమరి ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను - ఒకసారి ఆ రిపోర్టును తెప్పించి, చూడమని కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- హౌస్ కమిటీ రికమెండేషన్స్‌ను దృష్టిలోపెట్టుకొని, గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం హాప్‌హజార్డ్‌గా రిలాక్సేషన్స్ ఇచ్చిన వాటి అన్నింటిని క్రమ బద్ధీకరించాలనే ఉద్దేశ్యంతో క్యాబినెట్ సబ్-కమిటీ నొకదానిని ఏర్పాటుచేసి, శాస్త్రీయంగా రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. దాని తరువాత బిల్డర్సుతో మాట్లాడి వాళ్ళకున్న 9.10 ఉ.
ఇబ్బందులు తొలగించడానికి మళ్ళీ జి.ఓ. యిస్యూ చేయడం కూడా జరిగింది. ఇప్పుడు కూడా ఏవైతే జి.ఓ.లు యిస్యూ చేస్తున్నామో వాటిలో బిల్డర్సుకు ఇబ్బంది లేకుండా, దానితోబాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను దృష్టిలోవుంచుకుని యిక్కడ మన హైదరాబాదు సిటీలో ఏవైతే వసతులున్నాయో వాటిని బిల్డర్సుకు సమకూర్చి అన్ని సౌకర్యాలు యివ్వడానికి మళ్ళీ రూల్స్ ఫ్రేమ్ చేశాం. నాకు అభ్యంతరము లేదు. I can call all the

Floor Leaders.... and I wil discuss with them in my Chambers.

Mr. Speaker:- It would be more better, if the Floor Leaders.....

Sri M. Narasimha Reddy:- Sir, I will put before them all the G.O.s which have been earlier issued.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— మంత్రిగారు చెప్పేదేమంటే క్యాబినెట్ సబ్‌కమిటీ ప్రయత్నం చేశారని. ఈ క్యాబినెట్ సబ్‌కమిటీ యిచ్చిన రికమండేషన్స్ అనుగుణంగానే జి.ఓ.లు 75, 76, తేదీ 6.2.91 నాడు ఇచ్చారు. ఇవి వాస్తవ పరిస్థితులకు అనుకూలంగా లేవనే దృష్టితో వీటిని కూడా క్యాన్సిల్ చేసి మళ్ళీ జి.ఓ.లు యిచ్చారు. ఈ మళ్ళీ యిచ్చిన జి.ఓ.లు 262, 264. ఈ జీ.ఓ.లు పేపర్లలో పబ్లిష్ అయ్యాయి కాని అమలుకాలేదు. మళ్ళీ యిచ్చారు. కాబట్టి వాటికి శాంక్టిటీ యివ్వకుండా, హెచ్.సి. రికమండేషన్స్ దృష్టిలోవుంచుకుని ఒక అఫిషియల్ కమిటీ అఫీషియల్సును యిన్‌వాల్వ్ చేసి వేయండి.

మిస్టర్ స్పీకర్:— ఫ్లోర్ లీడర్సుతో మట్లాడి అన్నీ చేస్తాం అంటే మళ్ళీ కమిటీ ఎందుకు? He would like to have consultation with the Floor Leaders. I will put before the Floor Leaderz all the G.O.s existing, and I will take their suggestions.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అంతవరకు ఈ జి.ఓ.లను అబేయన్సులో పెట్టండి. Certain G.O.s were issued. You have published them in the papers, but they have not come to the light. What is the fun Sir. You keep all the G.O.s in abeyance.

మిస్టర్ స్పీకర్:— మళ్ళీ ఈవాళో రేపో పిలుస్తారు. జీ.ఓ.ల అబేయన్సు ఎందుకు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— జీ.ఓ.లు యిస్యూచేసారు. పేపర్లలో పబ్లిష్‌చేశారు. అవి అమలుకాలేదు. అవి చేతుల్లోకి కూడా రాలేదు. Sir, G.O. Nos. 261, 262 and 264 dated 8.4.1993. They were issued and they were not published. They have published in the newspapers. You are not implementing them. Sir, how is that?

Sri M. Narasimha Reddy:- I don't know....మీము జీ.ఓ.లు పబ్లిష్ చేయించాక అమలుచేయకపోవడం ఏమిటి? నాకు అర్థంకావడం లేదు.

Mr. Speaker:- The matter will be closed.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జి.ఓ.లను డస్టుబిన్‌లో పడేస్తే ఎట్లా సార్? My request to the Minister is to keep all these G.O.s in abeyance.

Sri M. Narasimha Reddy:- Why should I keep them in abeyance. I am ready to discuss with them and if there are any anamolies, I am there to correct it.... I am there to correct it. దానిలో మీకు కన్‌ఫ్యూజన్ ఏముంది? I will put all the G.O.s I will put before you the recommendations of the House Committee and will discuss with you and I will correct it wherever the defects are there. What is there? I will take their suggestion and follow it. దానిలో యింకేం యిబ్బంది లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేనుమంత్రిగారిని అడిగేది, have cases of discrimination come to your notice. మీరు ఆర్డర్సు యిచ్చినపుడు కూడా మీ యంత్రాంగం దానిని అమలుచేయని సంఘటన మీ దృష్టికివచ్చిందా? తద్వారా ఎన్ని కేసులు పెండింగులో వున్నాయి? Because they are pending in the court lakhs of rupees have become a burden on the exchequer. వాళ్ళ కోట్లాది రూపాయలు ఖర్చుబెట్టి, ప్రభుత్వం ఆదేశాలు యివ్వని కారణంగా, పెండింగులో వుండి పోతున్నాయి. ఎవరైనా నేరం చేస్తే వాళ్ళకు శిక్షవేయండి. You trim him. But to treat everyone as a criminal is also not good. That is my personal opinion. నేను మంత్రిగారిని అడిగేది డిస్క్రిమినేషన్ వచ్చిన సంఘటన మీ దృష్టికి వచ్చిందా? ఆదేశాలు యిచ్చి, అమలు జరగని మాట వాస్తవమా? ఎఫ్.ఎస్.ఐ. మీద, ఈ సెటప్ మీద ఎన్ని కేసులు కోర్టుల్లో పెండింగు వున్నాయి? నాలుగు సంవత్సరాలు ఫైల్సు ప్రాసెస్ చేయని కారణంగా కోర్టులో కేసులు పెండింగు వున్న మాట వాస్తవమేనా?

Sri M. Narasimha Reddy:- Sri Vidyasagar Rao, certainly there are some anamolies. Whenever a G.O. is issued by the Government, we send it to the Municipal Commissioner for implementation and there are certain anamolies. There are certain objections because in implementation they will have certain difficulties.

Sri K. Vidyadhara Rao:- If you want, I am prepared to go.... Sir, 4 years dilly-dallying is there.

(Interruptions)

Sri M. Narasimha Reddy:- Mr. Vidyadhara Rao, please bear with me. Why should not? He can get a reply to his question.

I am not deviating also. See I am giving in the reply. When we issue a G.O., after my approval, when it goes to the Municipal Commissioner for implementation, there are certain anamolies. దానిలో కొంత డిలే అవుతుంది. మేము వాటికి సమాధానలు యిస్తాం.. విద్యాధరరావుగారికి చెబుతున్నాను. ఏది ఏమయినా గాని కార్పొరేషన్ నుంచి సమాధానాలు వేటిక్పైతే రాబట్టగలుగుతామో అవి రాబట్టి మా జి.ఓ.లు అమలుచేసుకునే స్తోమత మా దగ్గర వుంది. అన్ని తీరులా ఆలోచన చేసుకుని ఆ జి.ఓ.లు యింప్లిమెంటు చేయడానికి కార్పొరేషన్‌కు ఆదేశాలు యిస్తాము. కార్పొరేషన్ వాళ్ళు, సి.సి.పి. వాళ్ళు, కమీషనరు ఏవైనా ఎనామలీస్ వున్నాయని, లేకపోతే క్లారిఫికేషన్స్ అడిగినపుడు అడగవచ్చు. గౌరవ ముఖ్యమంత్రిగారికి రిలాక్సేషను యిచ్చే అధికారం వుంటుంది. రిలాక్సేషన్లు యివ్వకుండా ఒక కమిటీ ఏర్పాటుచేశారు. ముగ్గురు ప్రిన్సిపల్ సెక్రటరీలతో ఒక కమిటీ ఏర్పాటుచేసి, మొదటగా ఫైళ్లన్నీ వారి దగ్గరకు పోవాలని, తర్వాత వారి రికమెండేషన్ మీద మినిస్టరుకు, ఆ తరువాత ముఖ్యమంత్రిగారికి పోయేలా ఏర్పాటు అయింది. ఏదయినా రూల్సు, రెగ్యులేషన్స్ డీవియేట్‌చేసి, ఎవరికైనా అక్రమంగా బిల్డింగు రూల్సుకు విరుద్ధంగా ఏ పర్మిషనూ యివ్వడం జరగలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను అడిగిన విషయం క్లియర్‌గా వుంది. మీరు డిస్క్రిమినేషన్ చూపడం వల్ల ఎన్ని కేసులు కోర్టుల్లో పెండింగు వున్నాయి? ఉదాహరణకు, Suppose, a fellow applied to you in 1990. 1990లో మీకు కావలసిన ఫార్మాలిటీస్ అన్నీ శాటిస్‌ఫై చేశాక, because of the discriminatory attitude of the Department. Your dilly-dallying with the file మీరు తర్వాత ఎన్నో రూల్సు మార్చారు. దానివల్ల penalty is being increased. Because of the change in the rules, because of the dilly-dallying of your department..... ఒక పక్క కోట్లాది రూపాయల వడ్డీ నష్టం జరుగుతోంది.

Sri M. Narasimha Reddy:- Sir, I would like to tell him one thing. If somebody wants to go to a court of law, I cannot stop him. I cannot stop him.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, పక్కపక్క బిల్డింగ్సుకి డిస్క్రిమినేషన్ ఏమిటి?

Mr. Speaker:- Just one minute. Pertaining to this question everything can be discussed in the Chamber.

Sri M. Narasimha Reddy:- If there is any discrimination courts will look into it. Whatever the court is ordering we are implementing them.

శ్రీ కె. విద్యాధరరావు:- పక్కపక్క బిల్డింగ్సుకి డిస్క్రిమినేషన్ ఏమిటండి? Sir, adjacent buildings. How can you have two different rules.

శ్రీ ఎం· నరసింహారెడ్డి:— అటువంటి అనుమానాలు ఏమి వున్నా, I would like to clarify you. I will call a meeting in my chamber. What all the discripencies are there and the parties have gone to the court, I am ready to settle them. మీరు మా నోటీసుకు తీసుకురండి· I will settle them.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:— మేము కొన్ని అడిగితే, మినిస్టరుగారు తమ ఛాంబరులోకి రమ్మన్నారు· వారి ఛాంబరులోకి పోవడానికి, సుదీర్ఘమైన చర్చలకు భయం అయ్యే, మినిమైజు చేయడానికి యిక్కడ అడుగుతున్నాం·

మిస్టర్ స్పీకర్:— అక్కడ ఖైరతాబాద్‌లో వచ్చిన విషయాన్ని కూడా చర్చించుతారు· మీరు ఛాంబర్‌లోకి వచ్చి డిస్కస్‌చేయండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం):— ఇది పాలసీ మ్యాటర్ సార్·

మిస్టర్ స్పీకర్:— పాలసీ మ్యాటర్ మాత్రమే కాదు· ఈ క్వశ్చన్‌కు సంబంధించింది కాదు· డిస్కస్‌చేసి చెబుతాము· 9·20 ఉ·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:— చాలావరకు ఛాంబర్‌లోనే మాట్లాడుకోవచ్చు· మంత్రిగారిని మేము వారు ఎగ్జంప్షన్స్ ఇచ్చినందుకు అడుగుతుంటే వారు ఛాంబర్‌లోకి వచ్చి మాట్లాడమంటున్నారు· ఎందుకు ఎగ్జంప్షన్స్ ఇవ్వవలసి వచ్చింది· అది చెప్పండి మీరు రూల్సు ఫ్రేమ్‌చేసుకొన్నాక ఎందుకు ఇచ్చారు? దీనివలన ఎగ్జంప్షన్స్‌కు స్కోప్ వచ్చింది, అవినీతికి స్కోప్‌వచ్చింది·

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:— చంద్రబాబునాయుడుగారూ, నేను గతంలోకి వెళ్లి మాట్లాడమంటే మాట్లాడతాను· మరి మీ మనసుకు చాలా బాధకలుగుతుంది···· మీకాలంలోనే ఇచ్చారు· అందులో 25 శాతం చేయలేదు మేము·

Mr. Speaker:- I would allow this subject to be discussed in the Chambers of the Minister. Yes Question No. 9357.

Sri M. Narsimha Reddy:- I am ready to discuss with you. I am ready to talk to you in my Chamber. నేను చెప్పడానికి రెడీగానే వున్నాను· ఇప్పుడు డిస్క్రిమినేషన్ ఎందుకు అని అడుగుతున్నారు· ఒక్కొక్క కేసులో ఒక్కొక్క రకమయిన డిస్క్రిమినేషన్ ఉంటుంది· ఎందుకు ఇవ్వవలసి వచ్చింది అంటే రామారావుగారు థియేటర్లు······

మిస్టర్ స్పీకర్:– అవన్నీ ఎందుకండీ? Yes Q.No. 9357, Minister for Endowments.....

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– ఎందుకు వేయవలసి వచ్చింది అంటే మరి నన్నేమి చేయ మంటారు సార్, బండారం బయటపెట్టాలి కదా మరి.

మిస్టర్ స్పీకర్:– ఈ మ్యాటర్‌ను ఛాంబర్‌లో డిస్కస్ చేద్దాము అన్న తరువాత ఇక చర్చ అనవసరం.

(ఇంటరప్షన్)

మీ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడుతాము అన్న తరువాత డిస్కషన్ లేదు. నేను ఇప్పుడు ఎవరినీ అనుమతించడం లేదు. మీ లీడర్స్ మాట్లాడిన తరువాత కూడా వినం అంటే ఇక చెప్పేది లేదు.

**టి.టి.డి.చే అతిథిగృహాల, సేవల రేట్ల పెంపు**

117–

*9357– శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు):– దేవాదాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తిరుమల కొండలపై అతిథిగృహాల, కుటీరాల మరియు వివిధ సేవల టిక్కెట్ల రేట్లను టి.టి.డి. పెంచివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి; తద్వారా టి.టి.డి.కి ఎంత ఆదాయం రాగలదని అంచనావేశారు?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ కె. యానాదిరెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) వసతుల రేట్లు పెంచినందుకు ఏడాదికి రూ. 1.5 కోట్లు, ఆర్జిత సేవల రేట్లను పెంచినందుకు ఏడాదికి సుమారు రూ. 3.6 కోట్లు మొత్తం అదనపు ఆదాయం రాగలదని ఆశించడమయింది. గెస్టుహౌసులు/కాటేజీలపై పెంచిన అద్దెలు, ఆర్జిత సేవలు, ఉత్సవాల టికెట్లపై పెంచిన రేట్ల సమాచారాన్ని చూపే ఒక వివరణను సభా సమక్షంలో ఉంచడమైంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, తిరుమల, తిరుపతి దేవస్థానం విలీగ్రిం ఏర్. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అది ఒక కమర్షియల్ ఆర్గనైజేషన్‌గా తయారంది. ఈ సేవలు, ఉత్సవాలు వీటికి 100 పర్సంట్ పెంచారు. దీనివలన ప్రభుత్వానికి

ఎంత ఆదాయం వస్తుంది. ఇంతకు మునుపు బోడిగుండు కొట్టుకుంటే ఉచితంగా చేసే వారు. దానికి ఇప్పుడు రూ. 5 వసూలుచేస్తున్నారు. ఈ విధంగా రాను రాను భక్తులు చాలా అవస్థలు పడుతున్నారు. ఇది మంచిది కాదు. ఇలాంటివి పెంచకుండా ఉండడానికి అవకాశం ఉందా? లడ్డు ధర పెంచారు. దీనివలన టి.టి.డి.కి ఎంత ఆదాయం వస్తుంది? ఒకపక్క ఈ విధంగా ఉండగా, ఇంకోపక్క మిస్‌ఎప్రొప్రియేషన్ విపరీతంగా ఉంది. అన్నదానానికి ఉపయోగించే బియ్యం నాసిరకం అని తెలుస్తున్నది. టి.టి.డి. పవిత్రమయిన స్థలం. దానిని కాపాడవలసిన బాధ్యత అందరిమీద ఉంది. దానిని కమర్షియల్ ఆర్గనైజేషన్‌గా చేయవద్దు. ముఖ్యమంత్రి ఇదే హౌస్‌లో హామీ ఇచ్చారు. కొండపైన ఇల్లీగల్ కనస్ట్రక్షన్‌ను అనుమతించమని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఎవరయినా సరే కొండపైన ఎలా చేయని అని క్యాటగరికల్‌గా చెప్పారు. ఈ రోజు హోటల్ కనస్ట్రక్షన్ చేస్తున్నారు. దానికి ముఖ్యమంత్రిగారు ఏమి యాక్షన్ తీసుకుంటారు?

శ్రీ కె. యానాదిరెడ్డి:— వారు వేసిన క్వశ్చన్‌కు, ఇప్పుడు అడిగిన సప్లిమెంటరీకి సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్:— అతిథిగృహాల నిర్మాణం ఏమయినా చేపట్టారా? పర్మిషన్ లేకుండా ఎవరూ కట్టడం లేదు కదా?

శ్రీ కె. యానాదిరెడ్డి:— దీనికి సమాధానం చెబుతాను అధ్యక్షా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు సార్. ఇది అందరికీ కావాల్సిన విషయం. హోంమినిస్టరుగారు కూడా స్వయంగా చెప్పారు. ప్రైవేటు లాడ్జిలకు పర్మిషన్ ఇవ్వము అని. దానికి భిన్నంగా ప్రైవేటు లాడ్జి పెడుతున్నారు. దీనికి సమ్మతిస్తున్నారా? ఈ విషయం రిలవెంట్.

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు మీకిచ్చిన రేట్లు విషయం టి.టి.డి. క్వశ్చన్‌కు సంబంధించి సరైన ఆన్సర్ ఉండగా, డైవర్ట్‌చేసి సమయం ఎందుకు వృథా చేస్తున్నారు?

(ఇంటరప్షన్)

మీరు ఇంకో ప్రశ్న వేయాలి. ఎవరన్నా ఆపారా? మీరు మరొకసారి చూడండి. 'సంబంధించిన' అని వుంది.

శ్రీ కె. విద్యాధరరావు:— కనీసం ప్రచారం కోసమయినా సౌకర్యాలు కలగచేసి, కన్సెషన్స్ ఇచ్చేదిపోయి ఒక కమర్షియల్ ఆర్గనైజేషన్ క్రింద తయారుచేస్తున్నారు. ఒక ప్రక్క మీరు చూస్తున్నారు, క్రిస్టియన్ మిషనరీలు వచ్చి ఊరూరు తిరిగి ప్రచారంకోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుంటే, మనకున్న ఒకే ఒక సంస్థను కమర్షియల్లైజ్ చేసి రేట్లు పెంచుతున్నారు.

మిస్టర్ స్పీకర్:— రేట్స్ది అడిగారు. దానికి సమాధానం చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:— ఇది ఎక్కడి న్యాయం? తిరుపతి మీద ప్రైవేటు హోటల్స్ ఎలా వేయము అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:— ప్రైవేటు కనస్ట్రక్షన్‌కు, దీనికి సంబంధం లేదు. ఒక్కసారి ముద్దు కృష్ణమనాయుడు వేసిన ప్రశ్న చూడండి. "If so, the details thereof and the estimated income that will be derived by the T.T.D.?

Sri K. Vidyadhara Rao:- Are we convert T.T.D. into a commercial organisation Sir. Are we to discard the sanctity of this pilgrim centre. సమాధానం రాలేదు సార్.

మిస్టర్ స్పీకర్:— సమాధానం అంటే కొత్తగా గృహాలు కడుతున్నారా, ఇల్లీగల్‌గా కడుతున్నారా అనేదానికి సమాధానం మొన్ననే చెప్పారు. మీరు ఇలా కాదుగానీ, ఎండోమెంట్స్ డిమాండ్‌మీద మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:— తిరుమల కొండప్కై కొత్తగా అతిథిగృహాలు అని వచ్చింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ముఖ్యమంత్రిగారు వున్నప్పుడు సభ్యులు ఎడ్వాంటేజ్ తీసుకుంటాము. ఆనాడు చీఫ్ మినిస్టరు వారి ఛాంబర్‌లోనుండి వచ్చి సమాధానం చెప్పారు. తిరుమలలో అతిథిగృహాలు కట్టనివ్వము అని. ఆ నమ్మకం మీద వున్నాము. తోటి శాసన సభ్యుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీకి భిన్నంగా, బ్రహ్మాండమయిన అతిథిగృహం కట్టడం, మరి ప్రైవేటు పర్సన్స్‌కు ఇస్తే జూదం, ఇతరమయినవి కూడా మొదలవుతాయి. అతిధగృహానికి సంబంధించిన విషయం ఏదయినా సప్లిమెంటరీనే. అది రిలవెంట్. ముఖ్య మంత్రిగారు వున్నారు కనుక మేము అడుగుతున్నాము. వారు ఆనాడు స్పందించినట్లు ఈనాడు స్పందించకపోవడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:— ఇది దానికి సంబంధమయిన క్వశ్చన్ కాదు. If there is a demand you can also tell it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ప్రైవేటు గెస్టు హౌస్ కట్టవచ్చా?

మిస్టర్ స్పీకర్:— ప్రశ్న గెస్ట్‌హౌస్ గురించి రాలేదు. రేట్ల గురించి వచ్చింది. ఇది సప్లిమెంటరీకి సంబంధించింది కాదు.

Sri Ch. Vidyasagar Rao:- We will take advantage of the presence of the Hon'ble Chief Minister.

Mr. Speaker:- The supplementary is not concerned with this. It does not concerned to this question.

శ్రీ కె. యానాదిరెడ్డి:- అధ్యక్షా, నేను చెబుతానంటే వినండి. నేను చెబుతానండీ. టి.టి.డి. దేవస్థానంలో నూటికి 90 శాతం అతిథిగృహాల విషయంలో ఎటువంటి హెచ్చింపులు చేయలేదు. రిఫ్రిజిరేటర్లు, టి.వి.లు, గీజర్లు మొదలయిన సదుపాయాలున్న అతిథి గృహాలకు, వాటిని తీసుకొనే యాత్రికులు భరించగలరు కాబట్టి పెంచడం జరిగింది. వీటిని 15.8.93 నుండి పెంచాము. సుమారు 600 గృహాలు మాత్రమే ఇందులో వున్నాయి. పోతే 3 వేల వసతి గృహాలు వున్నాయి. 20 వేల మంది యాత్రికులకు మామూలు ధరకే వాటిని ఇవ్వడం జరుగుతోంది. 1992–93 సంవత్సరంలో దేవస్థానం వసతిగృహాలప్పైన, సిబ్బంది జీతభత్యాలు, కరంటు, నిర్వహణ ఖర్చులు కలిపి 5 కోట్ల 85 లక్షలు ఖర్చు చేశాము. రాబడి రెండు కోట్లు వచ్చింది. అదనపు హెచ్చింపు వలన వచ్చే ఆదాయం 1 కోటి 50 లక్షలు, 2 కోట్ల 30 లక్షలు ఇంకా లోటు వుంది. సాధారణ యాత్రికులు, మధ్య తరగతి యాత్రికులకు ఇచ్చే అతిగృహాల రేట్లలో ఏమాత్రమూ హెచ్చింపు లేదు.

మిస్టర్ స్పీకర్:- ఆయన ఇచ్చిన జవాబులో కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించి రాలేదు. 9.30
ఉన్న గెస్ట్ హౌసెస్ రేట్ల విషయం మీకు ఆన్సర్ ఇవ్వబడింది. ఉ.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అతిథి గృహాలకు సంబంధించిన విషయం. ఇవి టి.టి.డి. అతిథి గృహాలేనా? మీరు ఇటీవల ప్రైవేటు అతిథి గృహాలకు కూడా పర్మిషన్ ఇచ్చారా?

(అంతరాయం)

ఇట్ యీజ్ రిలవెంట్. ప్రైవేటు అతిథి గృహాలలో రేట్లు టి.టి.డి. వారు డిసైడ్ చేస్తున్నారా? అయితే, ఎవరెవరికి పర్మిషన్లు ఇచ్చారో, వారి పేర్లు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- ఇది మీ క్వశ్చన్ కాదు. మీరు లేస్తే ఎట్లా? టైమ్ లేదు.

శ్రీ కె. యానాదిరెడ్డి:- నాయుడుగారు అడిగింది ఈ క్వశ్చన్‌కు సంబంధించింది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అతిథి గృహాలకు సంబంధించింది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఉన్న అతిథి గృహాలలో ఉన్న రేట్లకు సంబంధించింది మీరు అడిగారు. ఎందుకు బాల్‌రెడ్డిగారూ మీరు అడిగేది? అడిగిన క్వశ్చన్‌కు ఆన్సర్ పూర్తి కావాలి కదా? The Minister need not answer... మీరు కూర్చోండి అన్నప్పుడు కూర్చోవాలి. సర్, సర్ అంటూ ప్రతి దానికి ఎవరు చెప్పేది విననీయకుండా మాట్లాడితే ఎట్లా? నాకు టైమ్ లేదు. అందరికీ ఇవ్వాలి కదా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఒకసారి క్వశ్చన్ చూడండి. 'whether it is a fact that T.T.D. has enhanced the rates of Guest Houses, Cottages and on tickets of various Sevas at Tirumala Hills' మంత్రిగారు సమాధానం చెబుతూ, హోటర్స్లు, గీజర్లు, టి.వి.లు రేట్లు పెరగడం వల్ల కాటేజెస్ పెంచామని అన్నారు. సేవలకు ఎందుకు పెంచారు? 3.6 కోట్ల రూపాయలు Due to enhancement of charges of Sevas.....

మిస్టర్ స్పీకర్:- సేవలకు పెంచితే అభ్యంతరం ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- అదనంగా ఆదాయం వస్తోందని చెప్పారు. మనం హిందూ మతప్రచారం కోసం దేవస్థానం టి.టి.డి. ఫండ్స్ ద్వారా ఉపయోగించేది పోయి, దానిని కమర్షియలైజ్ చేయడం మంచిపద్ధతి కాదు. మరో ప్రక్క ఇతర మతాలవారు విదేశాల నుంచి నిధులు తెచ్చి ప్రచారం చేస్తుంటే, మనకు ఉన్న ఒక్క వ్యవస్థను కమర్షియలైజ్ చేయడం మంచిది కాదు. మీరు దానిని ఉపసంహరించుకుంటారా అనేది ఒకటి. ఇంక రెండోది ఏమిటంటే, గెస్ట్‌హౌస్ రేట్లు పెంచామన్నారు. గవర్నమెంట్ గెస్టు హౌసెస్ మాత్రమే లిస్టుచేశారు. ఇది కూడా ఎబ్‌నార్మల్‌గా పెంచారు. ఈనాడు భక్తులు ఎవరైనా వెళ్ళాలంటే.....

మిస్టర్ స్పీకర్:- ఇన్‌కమ్ వచ్చేదానికి మీరు ఎందుకు అడుగుతున్నారని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరే సమాధానం చెబితే ఎట్లా సర్?

మిస్టర్ స్పీకర్:- లేదు, వారే చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను అడిగేది, సేవలకు మీరు ధరలు పెంచడంవలన రూ. మూడున్నర కోట్ల ఆదాయం వస్తుందని జవాబు ఇచ్చారు. అదే విధంగా అతిథి గృహాల ధరలు పెంచడంవల్ల రూ. ఒకటిన్నర కోట్ల ఆదాయం వస్తుందని అన్నారు. ఈనాడు సేవల మీద, హిందూ మత ప్రచారం మీద ఖర్చుపెట్టి దానిమీద కన్‌సెషన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇతర మతాలకోసం కోట్ల రూపాయలు తెచ్చి, మన రాష్ట్రంలో ఖర్చు పెడుతున్నారు. అటువంటిది మన సొంత మతం కోసం ఉన్న ఒక్క వ్యవస్థనూ

కమర్షియలైజ్ చేస్తున్నారు. ఇది మంచిపద్ధతి కాదు. దీనిని ఉపసంహరించుకుంటారా? ఇంక రెండో విషయం, అతిథి గృహాల మీద ధరలు పెంచామన్నారు. అంటే టారిఫ్ పెంచామన్నారు. అదే విధంగా ప్రైవేటు గెస్టు హౌసెస్ మీద పెంచడానికి మీరు అనుమతి ఇచ్చారా?

శ్రీ కె. యానాదిరెడ్డి:— ప్రైవేటు గెస్టుహౌసెస్ విషయం ఈ క్వశ్చన్‌లో ఏమీ లేదు. సెపరేట్ క్వశ్చన్ వేయమనండి.

**Sri K. Vidyadhara Rao:**— Again the Minister is misleading the House, Sir.... ప్రైవేటు గెస్టు హౌజెస్ మా దృష్టిలో లేవు అన్నారు. ప్రైవేటు గెస్టు హౌసెస్ ఉన్న సంగతి మీకు తెలియదా? మీ దృష్టికి తీసుకువస్తే క్యాన్సిల్ చేస్తారా?

శ్రీ కె. యానాదిరెడ్డి:— అధ్యక్షా, అది ఈ క్వశ్చన్‌కు సంబంధం లేదు. సెపరేట్ క్వశ్చన్ వేయమనండి.

**Sri K. Vidyadhara Rao:**— I have clearly asked the question, Sir. మీరు సేవల కోసం ధరలు పెంచడంవల్ల ఆదాయం మూడున్నర కోట్ల రూపాయలు పెరిగిందని అన్నారు. అతిథి గృహాల టారిఫ్ పెంచడంవలన ఒకటిన్నర కోట్ల రూపాయల ఆదాయం పెరిగిందని అన్నారు. ఇది ఉపసంహరించుకుంటారా? మన మత ప్రచారం కోసం ఉపసంహరించుకుంటారా అన్నాను. అదే విధంగా ప్రైవేటు అతిథి గృహాలకు మీరు టారిఫ్ పెంచడానికి అనుమతి ఇచ్చారా, ఎంతపెంచారని అడుగుతున్నాను. అంటే లేదని అన్నారు. ప్రైవేటు అతిథి గృహాలు లేవు అంటున్నారు. మేము ఉన్నట్లు రుజువుచేస్తే, మీరు క్యాన్సిల్ చేస్తారా?.

శ్రీ కె. యానాదిరెడ్డి:— ఇది అన్నీ దేవాదాయాల కమిటీ వారు చూస్తారు.

మిస్టర్ స్పీకర్:— మీరు ఆయన చెప్పేది వినడం లేదు. కమిటీలకు ఉన్న.....

**Sri K. Vidyadhara Rao:**— Sir, he has given me an answer. The Trust Board has given permission to private guest houses — అని వారు జవాబు ఇచ్చారు. కాని, ఈ హౌజ్‌లో ముఖ్యమంత్రిగారు ఒక హామీ ఇచ్చారు. సర్, మీరు రికార్డులు చూడండి. ట్రస్టుబోర్డు పర్మిషన్ ఇచ్చిందని వారు ఇప్పుడే చెప్పారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:— మీరు ఒక్క నిమిషం వినండి. కమిటీలు వున్నాయి. దీనికి ఒక ట్రస్టు బోర్డు కమిటీవుంది. కమిటీ అక్కడకు వచ్చే ప్రజల సౌకర్యాలకొరకే డెసిషన్ తీసుకుంటుంది. అవకతవకలు మేము చూస్తున్నాము అని చెప్పారు. కాని, సౌకర్యాలు కాక, కమిటీలు పర్మిషన్ ఇచ్చిందని ఆయన చెప్పలేదు.

Sri K. Vidyadhara Rao:- I congratulate the Endowments Minister.....ఇప్పటికీ చెబుతున్నారు, కమిటీ అనుమతి ఇచ్చింది అంటున్నారు. మీరు వినండి. It is not correct, Sir. He has very much gone on record. కమిటీ అనుమతి ఇచ్చింది అన్నారు. ట్రస్ట్‌బోర్డు పర్మిషన్ ఇచ్చింది అని వారు స్పష్టంగా చెప్పారు. మీరు రికార్డులు చూడండి. నేను ఒకటే మంత్రిగారిని అడుగుతున్నాను. కమిటీ అనుమతి ఇచ్చిందా? లేదా? మీరు అనుమతి ఇచ్చింది అన్నారు. ప్రైవేటు గెస్టు హౌజెస్ కొండమీద ఉన్నాయని మేము రుజువు చేస్తాము. ముఖ్యమంత్రిగారు ఈ హౌజ్‌లో హామీ ఇచ్చారు. That he will not give permission for private guest houses -చెప్పమనండి? If we bring the cases to the notice of the Government, is he prepared to cancel the permission and acquire the property?

శ్రీ కె. యానాదిరెడ్డి:- గౌరవ సభ్యులకు చెప్పేది ఏమిటంటే, తమరు పెద్దగా అరవకండి, నేను చిన్నగా సమాధానం చెబుతాను, మీరు వినండి. నేను అటువంటిది ఏమీ చెప్పలేదు. మీరు ప్రత్యేకంగా ప్రశ్న వేయండి, నేను సమాధానం చెబుతానని, మీరు అడిగిన దానికి, దీనికి సంబంధం లేదని అన్నాను.

మిస్టర్ స్పీకర్:- లెట్ మీ సీ, లెట్‌మీ సీ ది రికార్డ్స్ అనడం బాగోలేదు. మంత్రివర్యులు తీసుకున్న భావనను మీరు విచారించడం లేదు. అక్కడకు వచ్చే ప్రజల సౌకర్యాల గురించి కమిటీ డెసిషన్ తీసుకుంటుంది, అవకతవకలు జరిగితే చూస్తాము అన్నారు గాని, కమిటీ పర్మిషను ఇచ్చింది అనలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవకతవకలను వారే ప్రోత్సహిస్తున్నారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- పాయింట్ ఆఫ్ ఆర్డర్. మన దేశంలో టి.టి.డి. డబ్బులు తీసుకువెళ్ళి అమెరికాలో పెట్టుబడి పెట్టిన పెద్దలు ఈవాళ ఇట్లా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇది సబ్జెక్టును డీవియేట్‌చేస్తుంది. మనం ఆన్సర్ ఇస్తే, దాని మీద సప్లిమెంటరీలు వస్తాయి.

శ్రీ కె. విద్యాధరరావు:- కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పిన దానికి చెబుతున్నాను. గత ప్రభుత్వం అమెరికాలో దేవస్థానాలు కట్టడానికి నిధులు తరలించింది అన్నారు. అందుకు మేము గర్వపడుతున్నాము. హిందూమత ప్రచారం కోసం విదేశాలలో ఖర్చుపెట్టిన మాట వాస్తవం. అందుచేత మీరు మనదేశంలో కమర్షియలైజ్ చేస్తున్నారా? మీరు హిందూ మత ప్రచారానికి వినియోగించేది పోయి, మీరు కమర్షియలైజ్ చేస్తున్నారు, ఒక బిజినెస్

క్రింద చేస్తున్నారా అని అడుగుతున్నాను. ప్రైవేటు గెస్టు హౌసెస్‌కు టారిఫ్ పెంచడానికి అనుమతి ఇచ్చారా అంటే, కమిటీ అనుమతి ఇచ్చింది అన్నారు.

మిస్టర్ స్పీకర్:– ఆమోదించింది అనలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– ప్రైవేటు గెస్టు హౌసెస్ వున్న మాట వాస్తవమేనా? అది చెప్పమనండి?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, అసల ప్రశ్న, ఉప ప్రశ్నలు, ఒక రకంగా కొన్ని ఫండమెంటల్ ఇస్యూలలోకి వెళుతున్నాము. ఇప్పుడు విద్యాధరరావుగారు మాట్లాడుతూ, – ఇది క్వశ్చన్ అవర్ అయినా, తమ అనుమతితో మాట్లాడుతున్నాను – గత ప్రభుత్వం విదేశాలలో కూడ మత ప్రచారానికి ఖర్చు పెట్టింది అని అన్నారు. అధ్యక్షా, అది ఎలా కరెక్టో నాకు అర్థంకావడం లేదు. గతంకానీ, ఇవాళకానీ, రేపుగానీ ఏ ప్రభుత్వమనేది మత ప్రచార కార్యక్రమాలు తీసుకునే కార్యక్రమం లేదు. కానీ హిందూ ధర్మ సంస్థలు మత ప్రచారం చేస్తున్నాయి. అలాగే క్రిష్టియన్ మిషనరీలు చేసుకుంటారు. 9.40 ఉ.

శ్రీ కె. విద్యాధరరావు:– టి.టి.డి. పర్మిషన్ ఇచ్చిందా?

Sri K. Lakshminarayana:- It is not a permission, Sir.

శ్రీ కె. రోశయ్య:– దయచేసి వారిని చూడమంటున్నాను. బహుశా ఆవేశంలో చెప్పి ఉంటే తప్పుకోండి, నాకు అభ్యంతరం లేదు. గత ప్రభుత్వం విదేశాలలో కూడ హిందూ మత ప్రచారం చేయడానికి ఖర్చుపెట్టింది, మేము గర్వపడుతున్నాము అన్నారు. నేను తమద్వారా ఆలోచన చేయమంటున్నాను. ప్రభుత్వానికి మతాలతో ముడిపెట్టకండి. గతంలోకానీ, ఇవాళ గానీ, రేపుగానీ నాకు తెలిసినంతవరకూ ఫండమెంటల్‌గా మత ప్రచార కార్యక్రమాలు ప్రభుత్వాలు తీసుకోవు. కాబట్టి అసలు ప్రశ్నను వదిలేసి మరొక యాంగిల్‌లోకి పోవద్దని అంటున్నాను. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాత ఇంకా అదనపు సమాచారం కావలసివస్తే వేరే ప్రశ్న వేయమన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, నేను కరెక్టు చేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఢిల్లీలో కట్టడానికి అనుమతి తీసుకొని కట్టిన మాట వాస్తవం. ప్రైవేటు సంస్థలకు ఏనాడూ అనుమతి ఇవ్వడం లేదు. వీరు ప్రైవేటు గెస్టుహౌస్ కట్టడానికి కొండమీన అనుమతి ఇచ్చారా?

శ్రీ కె. రోశయ్య:- దయచేసి వారి మెమొరీని రీకాల్ చేసుకోమంటున్నాను. అసలు ఈ ప్రశ్నకూ దీనికీ సంబంధం లేదు. ప్రైవేట్‌గా ఏదయినా ఇచ్చారా అనేది వేరే ప్రశ్న వేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దీనికి సంబంధం లేదు. కమిటీలున్నాయి, ప్రజల సౌకర్యాల గురించి తీసుకునే డెసిషన్ ఏమయినా ఉంటే, అవకతవకలయితే మేము చూసుకునేందుకు ఉన్నాము అన్నారు. పర్మిషన్ ఇచ్చాము అని అనలేదు. ఈ ఉపప్రశ్న దానికి సంబంధం లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- ***

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రశ్న దీనికి సంబంధం లేదు.

(అంతరాయం)

నేను ఎలౌ చేయడం లేదు. ఇది సంబంధం లేని ప్రశ్న. కావాలంటే ఎండోమెంట్స్ డిమాండ్ అప్పుడు మాట్లాడండి.

(అంతరాయం)

మ్యాటర్ ఈజ్ ఓవర్. నెక్స్ట్‌కి వెళదాము. సంబంధంలేని దాని గురించి వద్దు. ఇది రికార్డులోనికి పోదు, ఎందుకంటే సంబంధం లేదు. కొద్దిగా కూడా సంబంధం లేదు. ఈ విషయం గురించి శాసనసభ్యులకు రోజూ చెపుతున్నాను. ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే విన వలసిన అవసరం లేదు. ప్రశ్నకు సంబంధించి తప్ప ఏదీ వినను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు రోశయ్యగారు చెప్పినట్లు ప్రభుత్వ బాధ్యతకాదు. రిలీజియస్ ప్రాపగాండా చేయడం ప్రభుత్వ బాధ్యత కాదు. నేను దీనిని అంగీకరిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఐదర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎవరయినా ఆదాయాన్ని పెంచి సక్రమంగా పనిచేసే విధంగా, ఆబ్జెక్టివ్స్ ప్రకారంగా చేసే విధంగా ఆ రోజు చేశాము. కానీ ఈ రోజు అతిధి గృహాల పేరుతో ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లు కడుతున్నారు. పర్మిషన్ ఇస్తున్నారా? ఎందుకంటే అక్కడ ప్రైవేట్

***Expunged as ordered by the Chair.

గెస్ట్ హౌస్‌లు కడితే తిరుమల తిరుపతి దేవస్థానంకి ఆదాయం ఎంత వస్తుంది? రేట్లు కూడా వీరే ఫిక్స్ చేస్తున్నారా లేదా?

మిస్టర్ స్పీకర్:— దానికి జవాబు చెప్పవచ్చు కానీ సంబంధం లేదు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఇప్పటివరకూ ఎంతవరకు పర్మిషన్ ఇచ్చారు. అదే మాదిరిగా ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో చెప్పిన దానికి విరుద్ధంగా పర్మిషన్‌లు ఇచ్చిన మాట వాస్తవమా? ఇది ముఖ్యమయినది. ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.... చెప్పమూ అనండి. 5 గృహాలు కడతామని చెప్పమనండి. విరికితనం ఎందుకు? పర్మిషన్ ఇచ్చారు. విరికితనం ఎందుకు?

మిస్టర్ స్పీకర్:— డిమాండ్ మీద మాట్లాడండి.

హోంశాఖ మంత్రి (శ్రీ ఏ. ధర్మారావు):— అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు అడిగిన ప్రశ్న దీని క్రింద ఉప ప్రశ్నగా రాదు, తమ అనుమతి లేదు. సమయం పావుగంట దాటిపోయింది. ఎలా చూసినా దీనిమీద చర్చ ఎలొవేయడానికి వీలులేదు. తరువాతి ప్రశ్నకి వెళదాము.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):— అధ్యక్షా, ప్రభుత్వపరంగా, ఏ మతానికి ప్రాధాన్యత ఇచ్చేది లేదు. మనది సెక్యులర్ స్టేట్. ఎన్నో సంస్థలు వున్నాయి. భగవంతుని గురించి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మంటపాలద్వారా, ఆర్జిత సేవలద్వారా ఏమయినా చేసుకోవాలంటే మాకు అభ్యంతరం లేదు. వీరు అడిగే ప్రశ్నలకు ముఖ్య మంత్రిగారు స్పందించదలచుకుంటే చెప్పమనండి. కానీ మతం పేరు మీద ఈ సభ సమయాన్ని ప్రభుత్వం ప్రచారం చేయాలని ఈ సెక్యులర్ స్టేట్‌లో అంటే అది పాజిబుల్ కాదు. ఇది మతాతీత లౌకిక రాజ్యాంగం. ఒకవేళ జవాబు చెప్పదలచుకుంటే, అక్కడ ప్రైవేట్ లాడ్జింగ్‌లు కట్టాలన్నా, తిరుమల తిరుపతి దేవస్థానంకి నష్టం వస్తుందా లేదా అని అడుగుతున్నారు. సమాధానం చెబితే చెప్పమనండి, లేకపోతే లేదు. వేరే విషయాలు మాకు వద్దు.

శ్రీ కె. యానాదిరెడ్డి:— మరల వేరే ప్రశ్న వేయవలసినదే. దీనికి ఇది ఉత్పన్నం కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లకు సంబంధం లేదు.

(అంతరాయం)

మత ప్రచారానికి దీనికి సంబంధం లేదు. ఇది ఏడ్ రికార్డ్సులోకి పోదు. మళ్ళా దీనిని మొదలుపెడితే ఎలా?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సభలో ప్రధానమయిన పార్టీ తెలుగు దేశంపార్టీ అడిగింది. మిగతా వారమూ అడుగుతున్నాము. మేము అపాదించవడం కాదు. అవకాశం తీసుకుంటున్నాము. ***

Mr. Speaker:- I am not allowing this. I am going to the next question.... Please resume your seat... ఒకటికి ఒకటి మాట్లాడితే ఎలా? దానిని పెంచితే ఏమి వస్తుంది? నేను ఇంకో దానికి వెళతాను. ఒకటికి ఒకటి సంబంధం పెట్టి క్వశ్చన్ అవర్‌ని ఇంకొకరికి రానివ్వకుండా మేము తప్ప హీరోలు లేరు అనుకుంటే ఎలా?

(అంతరాయం)

9.50 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా ఒపీనియను చెపుతున్నాను. రికార్డులలోకి పోనీయండి. ఐ వాంట్ వాకౌట్.....

మిస్టర్ స్పీకర్:- ఈ అంశం మీద మిమ్ముల్ను ముఖ్యమంత్రిగారు ఇబ్బంది పెట్టడం లేదు.....

(అంతరాయం)

నేను దీనిమీద రాలేదు. దీనిని గూర్చి అలవ్ చేయను.

(అంతరాయం)

ఎందుకు యివ్వాలని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభ్యులు మేమంతా వాకౌట్‌చేస్తున్నాం. మాకు సరైన సమాధానం రాలేదు కాబట్టి మేము సభ్యులమందరమూ వాకౌట్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు వున్నారు కాబట్టి అవకాశం తీసుకుందాం అనుకున్నాం... మాకు రాలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మిమ్ముల్ను ఎవరు వద్దన్నారు పోకుండా. యు మస్ట్ ఆస్క్ అండ్ ఐ మస్ట్ గివ్ పర్మిషన్.

***Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు పర్మిషను యిస్తే మేం వాకౌట్‌చేస్తాము. రికార్డులోకి పోలేదు.....

మిస్టర్ స్పీకర్:- ఎవరన్నారు. రికార్డులోకి పోలేదని. మీరు మైకులోనే చెప్పారు. రికార్డులోకి పోయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ధన్యవాదాలు మేము వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము పదే పదే ప్రభుత్వం దృష్టికి ఈ ప్రైవేట్ హోటల్స్ కట్టడాన్ని, గెస్టు హౌసీల కట్టడాన్ని గూర్చి మీరు అనుమతి యివ్వడం వాస్తవమా అని అడిగినప్పటికీ, ప్రభుత్వం ఉద్దేశ్యం చెప్పకపోవడం, అది తీసుకున్న నిర్ణయాన్ని గూర్చి చెప్పలేని పిరికితనం దురదృష్టకర పరిణామం. అక్కడి పవిత్రతను కాపాడలేని స్థితిలో ఈ ప్రభుత్వం వుంది, అందులో యిది పూర్తిగా విఫలమైనందుకు నిరశన తెలియచేస్తూ మేం కూర్చుంటున్నాం.

**ENTERTAINMENT EXPENSES IN A.P.I.I.C.**

118-

*8624-Q.- Sri C. Narsi Reddy (Makthal):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh Industrial Infrastructure Corporation has spent lakhs of rupees during 1991-92 towards entertainment and tours of higher officials in the name of soliciting and promotion of business; if so, the amount spent on the same together with the agencies to which the entertainment charges are paid; and

(b) whether it is also a fact that the General Manager (Development) and Managing Director have drawn advances of Rs. 56,000/- and Rs. 47,000/- respectively during 1991-93; if so, the places toured by them and the nature of work turnedout?

Minister for Major Industries (Sri V. Rambhupal Chowdary):- (a) An amount of Rs. 54,886.25 paise was spent towards entertainment and an amount of Rs. 1,53,898 towards tour performed by the higher officials during the year 1991-92. The expenditure on entertainment incurred was for promoting commercial interests of the Corporation in authorised manner.

(b) General Manager (Dev.) and Managing Director have drawn advance of Rs. 58,900 and Rs. 9,500 respectively. The

details of places toured and nature of work done is shown in the annexure.

**STATEMENT OF TOURS UNDERTAKEN BY VICE-CHAIRMAN & MANAGING DIRECTOR DURING 1991-92**

| Sl. No. | Places visited | Nature of work turned out |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | Rajahmundry | Inspection of IEs/IDAs |
| 2. | Visakhapatnam | Inspection of IEs/IDAs |
| 3. | Tirupati | Inspection of IEs/IDAs |
| 4. | Visakhapatnam, Rajahmundry | Inspection of IEAs/IDAs |
| 5. | Delhi | Reg. Growth Centres work with Government of India. |
| 6. | Karimnagar | Election Duty |
| 7. | Visakhapatnam, Delhi | Reg. PETL Loan clearance with IFCI at Delhi. |
| 8. | Kurnool, Delhi | Inspection of IE, Kurnool, UNDP Project Meeting at Delhi. |
| 9. | Visakhapatnam | Review of EPZ works at Vizag and other IEs. |
| 10. | Delhi | WASME Regional Symposium on Entrepreneurship at Delhi. |
| 11. | Vijayawada, Visakhapatnam. | Visit of Kondapalli land and IEs, Vizag. |
| 12. | Visakhapatnam, Madras and Delhi | Reg. Industrial Areas at Vizag notification. |
| 13. | Nellore, Madras | Inspection of IEs/IDAs |
| 14. | Visakhapatnam | Accompanied Minister for Major Industries. |

**DURING 1992-93**

| | | |
|---|---|---|
| 1. | Visakhapatnam, Tirupati | Inspection of IEs |
| 2. | Rajahmundry | Inspection of IEs |
| 3. | Guntur, Vijayawada, Rajahmundry and Kakinada | Inspection of IEs |
| 4. | Visakhapatnam | Inspection of IEs |
| 5. | Vijayawada | Inspection of IEs |
| 6. | Visakhapatnam | Inspection of IEs & Discussions with Additional Commissioner regarding land acquisition cases. |
| 7. | Visakhapatnam | (same as 6) |
| 8. | Khammam, Madras | Discussions with M/s Tata Kothari Industries. |
| 9. | Kakinada, Visakhapatnam | Inspection of IEs/IDAs |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 10. | Kakinada | Inspection of IEs/IDAs |
| 11. | Bangalore, Madras | BIM Training at Bangalore |
| 12. | Delhi, Jaipur, Delhi Hyderabad. | Visit to Industrial Areas/Discussions with Indana Group for setting up Rubber products unit at Kondapalli. |

**TOUR DETAILS OF THE GENERAL MANAGER (D)**

**1991-92**

| Month | Place | Purpose |
|---|---|---|
| (1) | (2) | (3) |
| April, 1991 | Vizag | Attented the Enterpreneurs meet conducted by the Industries Department. |
| (a) T.A. Rs. 1,130.00<br>(b) D.A. Actuals<br>Actuals Rs. 330.00 | | Inspected Industrial Estate, IDAs, A, B, C, D Blocks & Autonagar, Discussed with entepreneurs about their problems. Reviewed the Sale Deeds Registrations. |
| | Warangal | Attended the meeting convened by District Collector about the Implementation of Powerloom Complex, Madikonda. |
| | Karimnagar | Inspected Industrial Estate. Discused various problems with the entrepreneurs. Visited D.I.C. Building and returned to Hyderabad via Warangal. |
| May, 1991 | Warangal | Attended the meeting about the implementation of Powerloom Complex. |
| | Khammam | Inspected IDA, discussed with G.M., DIC, about various problems. |
| | Warangal | Inspected Kothagudem IE/IDA Paloncha, Badrachalam. Discussed with PDDRA for release of funds to Powerloom COmplex under infrastructure. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | | Discussed the problems of Maintenance of Roads, Water Supply at Jangaon. |
| | (a) T.A. Rs. 228.00<br>(b) D.A. or Actuals Rs. 867.50 | Met P.R.O., EP, Warangal and requested please funds, under JRY for plantation of trees in IDA, Rampur. Got sanction for Rs. 5.00 lakhs. |
| June, 1991 | Nellore | Inspected TADA in Nellore. Visited IDA, Gummadipundi. |
| | Madras | Discussed with SIPCOT Officials, Commissioner of Industries about implementation of Growth Centres. |
| | Nellore | Inspected IDA, Autonagar, Nellore. Reviewed the Registration of Sale Deeds. |
| | Ongole<br>(a) T.A. Rs. 548.00<br>(b) D.A. or Actuals Rs. 1058.00 | Inspected Wood Complex, MIE at Ongole. Discussed with them about Road side drains visited the proposed Growth Centre site. |
| July, 1991 | Kurnool | Inspected IE at Kurnool. Construction of MIE Sheds, IDA expansion - Reviewed the Registration of Sale deeds. |
| | Cuddapah | Inspected IE/IDA, Cuddapah. Discussed about Water Supply position. Reviewed execution of such Deeds. |
| | Warangal | Met D.D.O., Z.P.P., Warangal. Handed over vacant areas/Green areas for Tree plantation. |
| | (a) T.A. Rs. 349.00<br>(b) D.A. or Actuals Rs. 1064.00 | Attended District Advisory Committee meeting in the Collectorate. Inspected IE, Jangaon. |
| | Warangal | Inspection of Site at Jangaon for expansion of IE/IDA. |
| | | Attended the inauguration of training programme. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| August, 1991 | Nalgonda | Accompanised Chairman, APIIC visited the site at Nagarjunasagar. |
| | Guntur | Inspected IE/Autonagar, Guntur. Water Supply Scheme at Guntur. |
| D.A. & Other Charges : Rs. 2,971.45 | | Extended meeting in the Collectorate for establishing Rural Artisan Complex at Guntur and land acquisition cases. |
| | Warangal | Inspection of progress of Works of Powerloom Complex. Discussion with PSFC/DRDA Officials about the financing of the Scheme. |
| | Kurnool | Inspected proposed Autonagar site at Kurnool and Industrial Estate. |
| | Hindupur | Inspected proposed sites for Growth centres at Hindupur, along with the xxxx. |
| | Bangalore | Visited IE/IDA developed by KIADS, Bangalore along with the Chairman APPIIC. |
| September, 1991 | Kakinada | Inspected IDA, Dolaishwaram, proposed Autonagar site at Rajahmundry. Proposed I.E. at Rajanagaram. Inspected IA, A.N. at Sarpavaram. |
| D.A. and others Rs. 1189.30 | Vizag | Inspected the proposed sites at Aganamudi. Sites handed over by Steel Plant. DA-OZE Blocks. Proposed sites at Bhimunipatnam, Chippada, C.N. site at Gurrampalem. |
| | | Deeds constructed/collapsed at Peda santyada. |
| October, 1991 | Kurnool | Review of execution of sale deeds. Budget proposals meeting 1991-92. |
| | Cuddapah | Review of execution of sale deeds and Budget proposals for 1991-92. |
| (a) T.A. Rs. 528.00 | | Conducted Enquiry proceedings. Inspected IE/IDA, Cuddapah. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| (b) D.A. or Actuals Rs. 2425.25 | | Discussion with entrepreneurs about their problems. |
| | Vijayawada | To attend Regional Seminar at Vijayawada. |
| | New Delhi | To discuss with Officials of Banking and IFCI about the clearance of Growth Centres. |
| December, 1991 | Tirupati | Inspection of IE/IDA at Tirupati. Review of Budget proposals. Execution of sale deeds. |
| | Khammam | Inspection of proposed Growth Centre site at Vemsoor. Proposed site inspection at Kodad. |
| (a) T.A. Rs. 695.00<br>(b) D.A. or actuals Rs. 1097.50 | | |
| January, 1992 | Vizag | Attended the Budget Meeting, Inspection of proposed site for Growth Centre, Vizianagaram (Bobbili). |
| | Guntur and Vijayawada | Attended the Budget meeting at Guntur and Vijayawada. |
| (a) T.A. : Rs. 3,168.00 | | Attended the meeting with the members of Pharmaciutial Association. |
| (b) D.A. or actuals : Rs. 1,595,50 | | |
| February, 1992 | Cuddapah Tirupathi | Inspection IE - Review of Sale Deeds. |
| (a) T.A. : Rs. 971.00 | | Inspection of Water Supply Scheme, Gajulamandyam. |
| (b) D.A. or Actuals Rs. 577.50 | | |
| March, 1992 | Kurnool | Inspection IE, Major Water Supply Scheme. |
| (a) T.A. : Nil | | |

| (1) | (2) | (3) |
|---|---|---|
| (b) D.A. or actuals | : Rs. 1,105.00 | Inspection of IE, Mahaboobnagar and Jedcherla. |
| | Karimnagar | Inspection of IE, Karimnagar. Discussed with G.A., DIC, Karimnagar. |
| | Warangal | Inspection of Powerloom Complex, Warangal construction works. |
| | | 1992-93 |
| April, 1992 | Warangal | Inspection of Powerloom Complex, construction. Discussion with GM, DIC Office inspection. |
| (a) T.A. Rs. 90.00<br>(b) D.A. or actuals Rs. 300.00 | | |
| May, 1992 | Cuddapah | Enquiry about execution of sale deeds, Inspection of IE/IDA. |
| | Nellore, Gudur and Tirupati | Review of sale deeds execution, Inspection of IE/IDA at Kavali, Nellore, Gudur, Pannamgadu, Gajulamandyam, in connection with collection of data. |
| (a) T.A. Rs. 2,167.00<br>(b) D.A. or Actuals Rs. 2,675.25 | | |
| June, 1992 | Kurnool Nandyal | To attend the meeting convened by Hon'ble Minister (SSI). |
| | Warangal | To attend review meeting of Powerloom Complex convened by the District Collector, Inspection of ZM's Office. |
| (a) T.A. Rs. 674.00<br>(b) D.A. or actuals Rs. 710.00 | | |
| | Vijayawada | 1. Guntur collapse sheds, Inspection/enquiry.<br>2. Major Water Supply Scheme Inspection, Guntur, Autonagar. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| July, 1992 | Nalgonda | Inspection of IE, Chityal. Discussion with Jt. Collector, G.M., DIC, Nalgonda for land acquisition at Kodad. |
| | Vijayawada | Inspection of IDA, Kondapally. |
| | Guntur | Meeting with Autonagar Entrepreneurs Association. |
| | Tirupati | Inspection of ZM's Office. |
| | Nellore | Inspection of ZM'z Office. Inspection of IE, Panamgadu. Inspection of IDA, Tada works. |
| | Warangal | Inspection of IE/AN Warangal. IDA, Madikonda. Review meeting with GM, DIC and PD, DRDA. |
| (a) T.A. Rs. 1,170.00 (b) D.A. or actuals Rs. 2,005.70 | | |
| August, 1992 | Kakinada | Attending enquiry work. Inspection o Zonal Office. Inspection of IDA. Review meeting. |
| (a) T.A. Rs. 1,810.00 (b) D.A. or actuals Rs. 460.00 | | |
| | Tirupati | Inspection of ZM's Office. |
| | Guntakal Kurnool. | Inspection of IE, Guntakal and Kurnool. |
| September, 1992 | Vijayawada | Inspection of IE/IDA/AN and Kondapally. |
| | Guntur and Kondapally | IDA. Enquiry about Registration of sale deed. |
| | Tadipatri Kondapur | Site selection for Tata Kothari Steel Ltd. |
| | Cuddapah | Inspection of AZM's Office. |
| (a) T.A. Rs. 2,059.00 (b) D.A. or actuals Rs. 1,965.00 | | |
| October, 1992 | Warangal | Inspection of ZM's Office. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | Vemsoor | Inspection of Growth Centre site along with Vasthu Consultant, Mr. K.V.V. Rao. |
| | Nellore | Inspection of A.M.'s Office. |
| | Tada | IDA, Tada Works. M.D., M/s. Tata Kothari Steels (P) Ltd., visited Tada. |
| November, 1992 | Tirupati | Inspection of ZM's Office. |
| | New Delhi | To discuss with the officials of Ministry of Industrial Development and DCSSI about the implementation of Growth Centres. |
| December, 1992 | Suryapet, Nalgonda, Khammam, Kothagudem & Bhadrachalam. | Inspection of IB at Suryapet, Khammam Bhadrachalam and Kothagudem and Nalgonda. |
| | Kakinada | Inspection of ZM'z Office. Inspection of IDA, Sarpavaram. |
| (for 10/92, 11/92 and 12/92) | | |
| | | Conducted enquiry proceedings. |
| (a) T.A. Rs. 6,859.00<br>(b) D.A. or actuals Rs. 3,455.40 | | Met the Collector regarding M/s. Essar Gujarat lands for taking possession of lands by handing over DDs. |
| January, 1993 | Hindupur<br>Kurnool<br>Mahaboobnagar | Inspection of Growth Centre Lands. Inspection of IE at Kurnool and Mahaboobnagar along with VC & MD, APIIC. |
| | Nizamabad<br>Tirupati<br>Cuddapah. | Inspection of ZM's Office.<br>Inspection of ZM's Office. |
| (a) T.A. Rs. 425.00<br>(b) D.A. or actuals Rs. 1,875.00 | | |

| (1) | (2) | (3) |
|---|---|---|
| February, 1993 | Vizag, | Attended Budget Meeting. |
| | Guntur, | IE/AN, Guntur inspection. |
| | Narsapur | IE/AN, Narsapur inspection. |
| | Vizag | Accompanied Japanese delegation for visit of IE/IDAs at Vizag. |
| | Madras | Participation in Industrial Campaign for TADA. |
| (a) T.A. Rs. 2,877.00 (b) D.A. or actuals Rs. 3,879.65 | | Visited Export Processing Zone at Madras. |
| March, 1993 | Vijayawada Nuzividu | Inspection of IDA, Kondapally, I.E. Vijayawada. Followed with the Hon'ble Minister for Major Industries. |
| (a) T.A. Rs. 508.00 (b) D.A. or actuals Rs. 445.00 | | |
| April, 1993 | Warangal | Inspection of ZM's Office. Enquiry about the well and other works. |
| | Eluru | Inspection of Industrial Estate. |
| | Suryapet | Inspection of Industrial Estate. |
| | Jangaon | Foundation stone laying ceremony of Industrial Estate at Janagaon. |
| | Patancheru | Inspection of IDA/IE, Patancheru. |
| | Warangal | Enquiry conducted. |
| | Vijayawada | Inpsection of Industrial Estate. |
| | Guntur and Narasaraoper | Accompained the Commissioner, Sri J. Bapu Reddy to assist him in the enquiry of site allotted to NBTR College at Narasaraopet. |
| (a) T.A. Rs. 787.00 (b) D.A. or actuals Rs. 1271.50 | | |

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, 1991-92లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వినోదముల నిమిత్తం రూ. 54,886.25ల మొత్తాన్ని, పర్యటన నిమిత్తం రూ. 1,53,898 మొత్తాన్ని ఖర్చుపెట్టడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఈ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం బడ్జెటులో ఎంత ప్రొవిజను యిస్తున్నది? ఈ సంవత్సరం బడ్జెటులో ప్రొవిజను మించి ఖర్చుపెట్టారా? లేకపోతే లోబడి ఖర్చుపెట్టారా? అసలు ఎంత కేటాయించారు? ఈ విషయమై మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి:- బడ్జెటు ప్రొవిజనులో ఎంటర్‌టెన్‌మెంట్ టాక్స్ క్రింద 90 వేల రూపాయలు పెడితే ఖర్చుపెట్టడం చాలా తక్కువ ఖర్చుపెట్టాము. అదే విధంగా టూర్స్ గురించి బడ్జెటులో 14 లక్షల రూపాయల అలకేట్‌చేస్తే, చాలా తక్కువ అమౌంట్ ఖర్చుచేయడం జరిగింది. ఈ ఒక్క కార్పొరేషన్ ప్రాఫిట్స్‌ను సంపాదించే కార్పొరేషన్. 1990-91లో 1.3 కోట్ల రూపాయల లాభం సంపాదించినప్పుడు, ఎంటర్‌టేన్‌మెంట్ టాక్స్, టూర్స్‌లో చేసిన ఖర్చు చాలా తక్కువ. కనుక ఏ విధంగా చూసినా దీనిలో ఇందులో అభ్యంతరకరమైన విషయాలేమీ లేవు.

## ఎరువులలో ఇ.టి.డి.ఎ. శాతము

119-

*5401- సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు (విజయనగరం), వై. రామకృష్ణుడు (తుని):- వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సూక్ష్మపోషక ఉత్పత్తులు, 12.5 శాతం వరకు ఎన్‌థైలీన్ డయామిన్ టెట్రా ఎసిటిక్ యాసిడ్ (ఇ.టి.డి.ఏ.)ను తప్పకుండా కలిగివుండాలని ఎరువుల చట్టం స్పష్టంగా నిర్దేశించిన విషయం వాస్తవమేనా;

(ఆ) కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలోని మార్కెట్లలో నాసిరకమైన మరియు నకిలీ ఎరువులు అమ్మబడినవా;

(ఇ) అయినచో, ఇట్టి నీతిబాహ్యమైన చర్యకు పాల్పడిన తయారీదారులపైన, వ్యాపారులపైన తీసికొంటున్న చర్య ఏమి?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):- (అ) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 11 ప్రత్యక్ష సూక్ష్మ పోషకాలలో రెండు పోషకాలు ఎన్‌థైలీన్ డయామైన్ టెట్రా ఎసిటిక్ ఆసిడ్ రూపంలో అంటే కెలేటెడ్ రూపంలో వున్నాయి. అవి జింక్ ఎన్‌థైలీన్ దయామైన్ టెట్రా యాసిడ్గా కెలేటెడ్ జింక్, ఐరన్ ఎన్‌థైలీన్ దయామైన్ టెట్రా ఎసిటిక్ యాసిడ్గా కెలేటెడ్ ఐరన్ జింక్ ఎథ్నిలైన్ డయామైన్ టెట్రా ఎసిడిక్‌యాసిడ్ రూపంలో నిర్దిష్టపరచిన కనీస జింక్ పరిమాణం 12 శాతం, ఐరన్ ఎథ్నిలెన్ డయామైన్ టెట్రా

ఎసిటిక్ యాసిడ్ రూపంలో నిర్దిష్టపరచిన ఐరన్ పరిమాణం 12 శాతం మాత్రమే. అంతే కాని 12.5 శాతం కాదు.

(అ) పశ్చిమ గోదావరి జిల్లాలో 3 కేసులు, గుంటూరు జిల్లాలో 5 కేసులు, ప్రభుత్వ దృష్టికివచ్చాయి. కృష్ణా జిల్లాలో అట్టి కేసులేవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.

(ఇ) పైన పేర్కొన్న విధంగా 8 కేసులన్నింటిలోను, ఒక కేసు విషయంలో మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు, ఒక ప్రయివేటు డీలరుకు ప్రమేయం వుంది. మిగిలిన ఏడు కేసులలో, 9 మంది ప్రయివేటు వ్యక్తుల ప్రమేయం వుంది. మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఒక ప్రయివేటు డీలరుయొక్క రిజిస్ట్రేషను సర్టిఫికెట్లను రద్దుపరచడమయింది. ఈ మూడు సంఘాల కార్యదర్శులను సస్పెన్షనులో ఉంచడమయింది. ప్రయివేటు డీలరును ప్రజా పంపిణీ చట్టం క్రింద నిర్బంధించడమయింది. మిగిలిన 7 కేసులలోని 9 మంది వ్యక్తులలోనుంచి, ముగ్గురు వ్యక్తులను ప్రజా పంపిణీ చట్టం క్రింద నిర్బంధించడమయింది. ఐదుగురిని అరెస్టు చేయడమయింది. ఒక వ్యక్తి పరారీలో వున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 99.9 మెట్రికు టన్నుల పరిమాణం గల ఎరువులను, గుంటూరు జిల్లాలో 7.4 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీన పరచుకోవడమయింది. వీటిలో డి.ఎ.పి. జింక్ సల్ఫేటు, సింగిల్ సూపర్ ఫాస్ఫేటు, జింక్ ఎథ్లెలెన్ డయామైన్ టెట్రా ఎసిటిక్ ఆసిడ్ ఉత్పత్తులు వున్నాయి. వారిపై న్యాయపరమైన చర్య కొనసాగుతున్నది.

శ్రీ వై. రామకృష్ణుడు:— అధ్యక్షా, ఈ ప్రశ్న యిచ్చి చాలా కాలమయింది. దాదాపు రెండు సంవత్సరాల పైన అయింది. ఇది చాలా ముఖ్యమైంది. సప్లిమెంటరీ అడిగే అవకాశం లేదు. సబ్‌స్టాండర్డ్ ఫర్టిలైజర్స్ ఉపయోగించడం వల్ల నష్టాలు ఏమిటన్న విషయం మీకు తెలుసు. మంత్రిగారికి తెలుసు. మంత్రిగారి సమాధానంలో దీని ఉపయోగం వల్ల పంటలు పాడవడం జరిగినట్లుగా క్లియర్‌గా వుంది. దీనిమీద 8 కేసులు బుక్‌చేశారు. అందులో కొంతమందిని అరెస్టు చేయడం, కొంతమందిని సస్పెండు చేయడం, కొంత మందిని డిటైన్ చేయడం మూలంగా డిఫరెన్షియేట్ చేస్తూ ట్రీట్‌చేశారు. కోపరేటివ్ సొసైటీసుకు సంబంధించిన, ప్రైవేట్ సెక్రటరీలు చేసినట్లు యిచ్చారు. దానికి బాధ్యులు ఎవరైనప్పటికీ, వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకున్నారా అన్న దానికి సరైన సమాధానం చెప్పలేదు. వాళ్ల రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేశాం అన్నారు. కోపరేటివ్ సొసైటీలలో అనేక రకాల బిజినెస్ చేయడం జరుగుతుంది. అందులో యిది ఒకటి. ఈ ఒక్క విషయం గూర్చి మొత్తం సొసైటీయొక్క రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయడం ఎంతవరకు సబబు? అంతేగాక అందులో పనిచేస్తున్న వ్యక్తులు ఎంతవరకు బాధ్యులో గుర్తించాలి. డబ్బులు తీసుకోవడానికి అలవాటుపడి ఈ తప్పిదానికి పాల్పడి ఉండవచ్చు. దానికోసం ఎంటైర్ సొసైటీని క్యాన్సిల్ చేయవలసిన పనిలేదు. వి.డి. యాక్టు క్రిందకు తీసుకువచ్చి దీనికి సంబంధం

వున్న వారందరిపైన యాక్షను తీసుకోవలసిన అవసరం వుంది. మరి యిప్పుడు ప్రెజెంట్ స్టేజ్ ఏమిటో మాకు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ప్రస్తుతం ఈ కేసులపై కోర్టులో విచారణ కొన సాగుతున్నది. విచారణ త్వరత్వరగా పూర్తి కావడానికి తగు చర్యలు తీసుకుంటున్నాను. సంబంధిత యాక్టు ప్రకారం డీలరు, మ్యానుఫ్యాక్చరర్‌నూ, అమ్ముతున్న వాళ్ళనూ యిద్దరినీ కూడా బుక్‌చేసే అవకాశం యాక్టులో వుంది. అందుచేత సొస్కైటీ డీలరునూ, అమ్ముతున్న వాళ్ళనూ కూడా బుక్‌వేయడం జరిగింది. ప్రాథమిక చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో వారి పాత్రలేదని విచారణలో తేలితే, ఋజువైతే వెంటనే వారిని వదలి పెట్టడం జరుగుతుంది.

## గేదెల పెంపక కేంద్రము (బఫెలో బ్రీడింగ్ సెంటర్)

120—

*9353— శ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురజాల):— పశు సంవర్ధన, పాడి పరిశ్రమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, నకరెకలు మండలం, నరసింగపాడులో గేదెల పెంపక కేంద్రము (బఫెలో బ్రీడింగ్ సెంటర్) ఏ సంవత్సరంలో ప్రారంభింపబడింది;

(ఆ) సదరు పశువృద్ధి క్షేత్రము చేపట్టిన కార్యక్రమాలు ఏమి;

(ఇ) 'ఎంబ్రియోట్రాన్స్‌ఫర్ సిస్టం' ద్వారా కృత్రిమ గర్భధారణద్వారా అధికపాలు ఇచ్చే గేదెలను ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకొనబడుచున్నవా;

(ఈ) ఈనిన గేదె తిరిగి మూడు నెలలకే గర్భం ధరించే విధంగా శాస్త్రీయ పద్ధతులను రూపొందించారా;

(ఉ) ఈ పద్ధతులను అమలుజరిపేందుకుగాను ఏ ఏ గ్రామాలను ఎంపిక చేశారు?

పాడి పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ ఎస్. రఘువీరారెడ్డి):— (అ) 1988, ఫిబ్రవరిలో ప్రారంభించడం జరిగింది.

(ఆ) చేపట్టిన కార్యకలాపాలు ఈ క్రింది విధంగా వున్నాయి:—

(1) ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నిక్కు, కృత్రిమ గర్భధారణ పద్ధతులను ఉపయోగిస్తూ అధికపాలు ఇచ్చే గేదెలను ఉత్పత్తి చేయడం;

(II) ఘనీభవించిన వీర్య కేంద్రాలు, సంతతి పరీక్షా పథకం కోసం జిల్లా సహకార పాల యూనియన్లు/రాష్ట్ర పాడి సంఘాల సమాఖ్య/పశు సంవర్ధన శాఖకు మేలు జాతి ఆబోతులను సరఫరా చేయడం;

(III) కేంద్ర ప్రభుత్వ బయోటెక్నాలజీ శాఖ "మల్టిపుల్ ఓవులేషన్ – ఎంబ్రియా ట్రాన్స్‌ఫర్ మూలంగా పశుగణ అభివృద్ధి" స్కీమ్స్, టెక్నాలజీ మిషను క్రింద ఏర్పాటయి, దేశంలోని నాలుగు కేంద్రాలలో ఒకటిగావున్న ప్రాంతీయ ఎంబ్రియా ట్రాన్స్‌ఫర్ సెంటర్ కార్యకలాపాలను నిర్వహించి, దేశమంతటా 21 రాష్ట్ర ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ సెంటర్లకు 'క్రయో–ప్రిజర్వుడ్ బఫెలో' ఎంబ్రియోస్'ను సరఫరా చేయడం.

(IV) ఏంబ్రియా ట్రాన్స్‌ఫర్ ప్రాక్టీషనర్లకు, లేబరేటరీ టెక్నిషియన్లకు శిక్షణ ఇవ్వడం;

(V) పాడి గేదెల నిర్వహణకు అనువైన సాంకేతిక పద్ధతులను అభివృద్ధిచేయడం, పాడి పరిశ్రమలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం;

(VI) భూమి అభివృద్ధి, భూమిని సేద్యార్హం చేయటం, నీటిసాగు, వ్యవసాయంలో యాంత్రిక పద్ధతులు, పంటమార్పిడి పద్ధతులతోపాటు పశుగ్రాసం పెంపకంలో మరింత సమర్థవంతమైన విధానాలను అనుసరించటం;

(VII) జిల్లా సహకార పాలయూనియన్లు/ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సంఘాల సమాఖ్య, ఇతర అభివృద్ధి ఏజెన్సీలను సరఫరా చేయుటంకోసం మేలు రకం పశుగ్రాసం విత్తనాలను ఉత్పత్తిచేయడం.

(ఇ) అవునండి, కృత్రిమ గర్భోత్పత్తి ఎంబ్రియో ట్రాన్స్ఫరు పద్ధతులను ఉపయోగించి గేదెల పెంపకం కేంద్రం ప్రతి సంవత్సరం అధికంగా పాలను ఇచ్చే దాదాపు 200 ముర్రాజాతి గేదె దూడలను (మగ, ఆడ) ఉత్పత్తి చేస్తున్నది. మేలు జాతిగేదెల ఉత్పత్తిని ద్విగుణీకృతం చేయడానికి గేదెల పెంపకం కేంద్రం 1994, ఏప్రిల్ 1వ తేదీనుండి 'ఓపెన్ న్యూక్లియస్ బ్రీడింగు సిస్టం' అనే ప్రాజెక్టును ప్రారంభించాలని ప్రతిపాదించింది.

(ఈ) అవునండి. మంచి యాజమాన్య పద్ధతులు, శాస్త్రీయ పద్ధతుల ద్వారా పౌష్టికాహారం ఇవ్వడం, అనువైన బ్రీడింగు టెక్నికులను ఉపయోగించడం ద్వారా గేదె ఈనిన మూడు నెలలలోగా సూడికట్టించే అవకాశం వుందని గేదెల పెంపకం కేంద్రం నిరూపించగలిగింది.

(ఉ) గేదెల పెంపకం కేంద్ర జాతీయ స్థాయి సంస్థ. పాడిపశువుల శాస్త్రీయ యాజమాన్య పద్ధతులకు సంబంధించిన సమాచారాన్ని ఈ సంస్థ ప్రచారం చేస్తుంది. ఈ సంస్థ తన ప్రావీణ్యత ద్వారా గడించిన ప్రయోజనాలను జాతీయ పాడిపరిశ్రమాభివృద్ధి

బోర్డు అమలుచేసే పాలవెల్లువ కార్యక్రమం క్రింద రాష్ట్ర ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ సెంటర్ను, జిల్లా సహకార పాల యూనియన్లు, రాష్ట్ర పాడిపరిశ్రమ సహకార సంఘాల సమాఖ్యల ద్వారాను అందిస్తుంది.

సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- మన రాష్ట్ర ప్రభుత్వానికి కాన్స్టిట్యూషనల్ హెడ్ గవర్నర్‌గారండీ, గవర్నర్‌గారు అనే మాటలు ఈ ప్రభుత్వానికి తప్పకుండా బేరింగ్ ఉంటుంది. గవర్నర్‌గారు చీఫ్ లిక్కర్‌ని ప్రవేశపెట్టడం ద్వారా ప్రొహిబిషన్ అన్‌యారాక్ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి అంటున్నారు. ఈ ప్రభుత్వం మాత్రం అనేక బ్రాండీలు, చీప్ లిక్కర్ ప్రవేశపెట్టి మార్కెట్‌లో వదిలిందని చెపుతున్నాను. ఇప్పుడు గవర్నర్‌గారు ఓపెన్‌గా పిలుపు ఇచ్చారు లా అండ్ ఆర్డర్ బ్రేక్‌చేసి అయినా సరే బ్రాండ్ షాప్స్‌ని లూటీ చేయండి దాడీ చేయండి అని ఓపెన్‌గా పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా అదే అయితే you must come out with some facts. ఎందుకంటే అటాక్‌చేసి డబ్బు కట్టించుకొని లైసెన్స్ ఫీజులు ఇచ్చారు, వారి ఫీజ్ వారికి వెనక్కి ఇచ్చేస్తే మొత్తం అటాక్ చేయమంటే తొందరగా చేయవచ్చు. Law will permit or not; Let the Government come out with certain facts. I am appreciating the spirit of the Governor Sir. మనసా వాచా చిత్తశుద్ధితో అమలుజరపాలని అయనకు ఉంది. కొంతమంది అంటున్నారు ఈ ఎం.ఎల్.ఏ.లు నూటికి 60 శాతం త్రాగే వారే ఉన్నారని, బయట చెపుతున్నారు. అది మనకు గౌరవమా? అగౌరవమా నాకు అర్థముకావడం లేదు. వెనకాలనుంచి నూటికి 90 శాతం అంటున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి:- ఎం.ఎల్.ఏ.లు త్రాగుతారు అన్నది రికార్డ్సునుంచి ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వెంకటరెడ్డిగారితో నేను డిస్‌ప్యూట్ కావడం లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి:- ఎం.ఎల్.ఏ.లు త్రాగారు అన్నది అసెంబ్లీలో సభ్యతగా ఉండదు ఏమో అది ఎక్స్‌పంజ్‌చేయమని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎక్కడ ఉన్నా శాసన సభ్యులే త్రాగరు.

Sri P. Nageswara Rao:- I appreciate the spirit of the Hon'ble Minister Sir. బయట మాత్రం గవర్నర్‌గారు ఒక సభలో నూటికి అరవై శాతం త్రాగుతున్నారని ఒక ఎం.ఎల్.ఏ. గారు నవ్వారని, ఆనందించారని అన్నారు. ఇప్పుడు శాసనసభ్యులనే విషయం ప్రస్తావించడం లేదు ఎంత మంది త్రాగుతున్నారో లేదో అన్నది. కానీ గవర్నర్‌గారు అఫీషియల్‌గా బ్రాండీ షాపులపై దాడి చేయమంటుంటే what is the policy of the Government? మీరు ఏదైతే బయటకు వస్తే అంతాకలిసి

ఒక నిర్ణయం చేద్దాము, దానికి సంబంధించి ఆలోచన చేయకుండా వన్ వే ట్రాఫిక్ అంటే ఎట్లా సార్. గవర్నర్ పాలసీ వేరే ప్రభుత్వం పాలసీ వేరే అయితే చెప్పమనండి. రోశయ్యగారిని, వెంకటరెడ్డిగారిని..... ఐ వాంట్ టు గో ఆన్ రికార్డ్. గవర్నరుగారు మన కాన్‌స్టిట్యూషనల్ హెడ్ సార్, వారు ఏమి చెప్పినా ప్రభుత్వం తరఫున ఉన్నదనే అభిప్రాయం ఉంది సార్.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, శ్రీ నాగేశ్వరరావుగారికి ప్రత్యేకంగా తోడ్పడవలసిన అవసరం లేదు అనుభవం కలిగిన వారు. మనము రాజ్యాంగ సూత్రాల ప్రకారంగా మన నిబంధనల ప్రకారంగా, గవర్నర్, గవర్నర్‌గారి యాక్టివిటీల గురించి ఇక్కడ డిస్కస్ చేయడం సాంప్రదాయం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు ఒక మంచి సూత్రము చెప్పారు అందరూ తాగకుండా ఉంటే మంచిదని అన్నారు తప్పు.....

శ్రీ కె. రోశయ్య:- మంచి చెప్పినా చెడు చెప్పినా గవర్నర్‌గారు మాట్లాడిన మాటలను ఇక్కడ మనము ఒక చర్చనీయాంశంగా చేయకూడదు -- బట్ ఎబౌట్ ది రెస్ట్ ఆఫ్ ది థింగ్. గవర్నర్‌గారి పేరు లేకుండా మెన్షన్ చేయండి. అప్రాప్రియేట్ టైమ్‌లో నోట్ చేసుకొని ఆన్సర్ చెపుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నాకు ఏమీ అభ్యంతరం లేదండి. గవర్నర్‌గారు కాన్‌స్టిట్యూషనల్ హెడ్‌గా చెప్పాను, వారి పేరుని ఉదహరించలేదు. హయ్యర్ అథారిటీస్‌లో ఉన్న వారు చట్టాన్ని బ్రేక్ చేయాలని చెపుతున్నారు. బ్రేక్ చేస్తామండి. లెట్ ది హానరబుల్ మినిస్టర్ సే సమ్‌థింగ్ ఎబౌట్ ఇట్. మీ ద్వారా ఎక్సైజ్ మంత్రిగారికి నివేదిస్తున్నాను. బ్రాండీ షాపులపై దాడి చేద్దామా? మీరు మేము కలిసి పోదామా? విల్ ది లా పెర్‌మిట్ ఇట్? దానికి కావలసినది ఏదైనా చేయండి. గవర్నరుగారి పేరు లేకుండా మాట్లాడదామండి.

శ్రీ జి. వెంకటరెడ్డి:- నోట్ చేసుకొన్నాను సార్.

Mr. Speaker:- At the appropriate time, appropriate action will be taken as per the norms and rules....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇప్పుడు స్పిరిట్ తోటి ఆలోచన చేసి మహిళా సంఘాలు మేము అంతా కలిసి దాడికి వెళితే మాపై కేసులు పెట్టకుండా హోం మంత్రిగారు హామీ ఇస్తే విత్ ట్రూ స్పిరిట్ తోటి మేము ముందుకు పోవడానికి సిద్ధంగా వున్నాము. హోం మంత్రిగారికి చెప్పండి కేసులు పెట్టకుండా ఉండమని.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు ఎట్లా చెపుతారు, ఎక్సైజ్ మంత్రిగారు చెప్పాలి కదా. దే విల్ టేక్ రియల్ యాక్షన్.

శ్రీ చిక్కాల రామచంద్రారావు:- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో తాళ్ళరేవు 10.
మండలంలో వెంకటాయిపాలెం గ్రామంలో శ్రీకర్రివెంకన్న కుమారుడు కర్రి శీను అనే 22 ఉ.
సంవత్సరాల యువకుడు అడవిలో పుల్లలు కొట్టడానికి వెళుతూ ఉంటే దారిలో చెరువు గట్టు మీద ఎవర్నైతే గుమాస్తాలు ఉన్నారో అడ్డగించి ఈ చెరువు మీద వెళ్ళడానికి వీలులేదు అని చెప్పినప్పుడు, అతను నాకు పుల్లలు కావాలి పుల్లలు ఎప్పుడు కొట్టుకొని వెళు తున్నాను అని చెప్పినప్పుడు కొంచెము దూరం వెళ్ళనిచ్చిన తరువాత అతి దారుణంగా రాక్షసతత్వంతో డీజులు ఆయిల్ ఒంటిమీద పోసి తగలపెడితే అతను ఆసుపత్రిలో చావుబ్రతు కుల మధ్య వున్నాడు. 80 శాతం వళ్ళు కాలిపోయింది అన్యాయంగా, అక్రమంగా రాక్షసతత్వంగా కనివిని ఎరుగునటువంటి మత్స్యకారున్ని చంపివేయడానికి ప్రయత్నం చేశారు. అతను చావు బ్రతుకుల మధ్య ఉన్నాడని అక్కడ డాక్టరు చెప్పినాడు. కోరంగి గ్రామంలో, చెరువు యజమానులు ఎవరు ఉన్నారో అతని పేరు శ్రీ రఘు అని చెప్పినారు. ఇంతవరకు కేసులు పెట్టలేదు. చాలా దారుణంగా ఉంది పరిస్థితి. మత్స్యకారులు నాకు నిన్న రిప్రజంటేషన్ చేసినారు. గతంలో కూడా కాకినాడలో మత్స్యకారులు కేసులు పెట్టినారు. ఆ కేసులు బయటకు తీయలేదు. మత్స్య పారిశ్రామికవేత్తలు అనేకమంది వున్నారు. ఇటువంటి సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయడంలేదని మత్స్యకారులు మేము బ్రతకలేకపోతున్నామని చెబుతున్నారు. మత్స్య శాఖామంత్రిగారికి కూడా తెలుసు. వారు ఆవేదన ఆందోళన చెందుతున్నారు. ఈ కేసులో న్యాయం చేయమని దెబ్బతిన్న మనిషికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ముద్దాయి మీద ఇమ్మీడియట్‌గా అరెస్టు చేయాలని మత్స్యకారులు మీద ఇటువంటి సంఘటనలు జరగ కుండా అరికట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నోటు చేసుకొన్నాను. తగుచర్య తీసుకొంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో శ్రీ బుచ్చల రాజేంద్ర అనే యువకుడును పోలీసులు చిత్రహింసలు పెట్టినారు. పెట్టిన చిత్రహింసలు చూస్తే మాత్రం చాలా మధ్య యుగంలోలాగా ఉన్నది పరిస్థితి. పోలీసు డిపార్టుమెంటుకు ఇది నాగరికత యుగంలో ఉన్నామని గుర్తురావడంలేదు అతడుచేసిన నేరం అల్లా దొంగ సారాను ఇంట్లోకి పోయి ఈ సారా ఎందుకు అమ్ముతున్నార అని ఆ సారాను ధ్వంసం చేసినాడు. ఇది ఆయన చేసిన నేరం. ప్రభుత్వం వారు ఎప్పుడు దొంగసారా ఎవరు పట్టుకొని మేము సహకరిస్తామని ఒకవైపు చెబుతున్నారు. అతడు అక్షర ఉద్యమ ముఖ్య కార్యకర్తగా పేరు ఉంది. చాల ప్రముఖపాత్ర వహిస్తున్నాడు. అతడు దొంగసారా పట్టుకొన్నాడని చెప్పి పోలీసులు అతడు దాహం అంటే మూత్రం త్రాగమని చెప్పారు. రక్తం కారేటట్లు కొట్టి, రక్తం కారుతుంటే రక్తం త్రాగమనిచెప్పినారు. అటువంటి సంస్కృతి పోలీసులకు ఎందుకు అలవడ్డది. చిత్రహింసలు పెట్టి సూదులతో గుచ్చినారు. చివరకు నిన్న నక్సలైటు అని ఒప్పుకో లేకపోతే కాల్చిపరవేస్తామన్నరు. మొత్తం పోలీసు డిపార్టుమెంటుకు కళంకం తెచ్చేటువంటిది ఇది. తమరు వచ్చిన కాని తరుచు జరుగుతున్నాయి. దానిని అదుపులో

చేయాలని లేకపోతే నాగరికత ప్రపంచం అసహ్యించుకొనేటటువంటి పరిస్థితి వస్తుంది. అతనికి పోలీసులు సహకరించక దుర్మార్గానికి పాల్పడడమే. అటువంటి అధికారులను వాళ్లను వెంటనే సస్పెండుచేసి విచారణ జరిపించి వాళ్లను డిస్‌మిస్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆయొక్క రాజేంద్రను తీసుకొచ్చి పూర్తిగా వైద్య చికిత్స చేయించి అతనికి నష్టపరిహారం ఇప్పించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నోటుచేసుకొన్నాను తగుచర్య తీసుకొంటాను. శ్రీ రాఘవరెడ్డిగారు చేసిన రిమార్కు మీరు వచ్చిన తరువాత ఇటువంటి ఎక్కువ అనేది మాత్రం మోష్ట్ అన్‌ఫార్చునేట్, వారి ఇష్టానికి వదిలిపెడుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వారు వచ్చినా కానీ తరుచు జరుగుతున్నాయి అన్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, శాసనసభ నడుస్తున్నప్పుడు అత్యవసరంగా కొన్ని ప్రభుత్వం నిర్ణయాలు చేస్తున్నటువంటి సందర్భంలో చేయవలసినవి ఉన్నాయి అనుకోండి. రాష్ట్ర వ్యాప్తంగా యువకులు కోరేది శాసనసభ్యుల్లో ఏదైనా ప్రస్తావన చేస్తే కొంతమంది ఊరటకలుగుతుందని అటువంటి నమ్మకంతో మాదగ్గరకు వస్తున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్‌కు 28 సంవత్సరాలు లిమిటేషన్ శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసినారు. దానిని ఇప్పుడు 26 సంవత్సరాలు చేస్తున్నారని చెబుతున్నారు. ఆ పిల్లలు అంతా బాధపడుతున్నారు. అంతా ఏడుస్తున్నారు తమిళనాడులో 30 సంవత్సరాలు ఉంది ఇక్కడ 28 సంవత్సరాలు ఉంది. సెలక్టు అయ్యే అవకాశం పోతుందని హైదరాబాదు చుట్టూ తిరుగుతున్నారు. మంత్రిగారు స్పందించి యువకులకు సహాయం చేయాలని ఏజ్ లిమిట్ 28 సంవత్సరాలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే సమంజసంగా ఉంటుంది. తమిళనాడులో 30 సంవత్సరాలు వుంది. ఇవాళ రేపో నోటిఫికేషన్ ఇస్యూ చేస్తారని అంటున్నారు. హోంమంత్రిగారు పాజిటివ్‌గా స్పందించాలని మీద్వారా కోరుతున్నాను. మోటారు వెహికల్సు ఇన్‌స్పెక్టరుగా సెలెక్షన్ అయినా వాళ్లకి రిటన్ టెస్టు మార్కులు చూడకుండా ఓరల్ టెస్టు జరిపి అవినీతికి పాలుపడ్డారని హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసినారు. సెలక్టు అయినా వాళ్లకు యుద్ధప్రాతిపదికన ఆర్డర్సు జారీచేస్తున్నారు వెంటనే జాయిన్ కమ్మనమని. వాళ్ళు అందరు జాయిన్ అయితే మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్సు సెలక్షన్సు లోపట అవినీతి జరిగింది. ఈ రెండిటి మీద చర్యలు తీసుకోమని 90 శాతం మంది ఒకే కమ్యూనిటీకి చెందినవారు సెలక్టు అయినారని ఆరోపణ ఉంది. రిటెన్ టెస్టు మార్కులు తీసుకోవాలి. ఈ రెండు అంశాల మీద మంత్రిగారు స్పందించాలని సబ్ ఇన్‌స్పెక్టర్సు ఏజ్ లిమిట్ 28 సంవత్సరాలు ఉండాలని, మోటారు వెహికిల్సు ఇన్‌స్పెక్టరు పోస్టులు భర్తీ వెంటనే నిలుపుదలచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నోటుచేసుకొన్నాను. తగు చర్యతీసుకొంటాను.

నాల్గవ రోజు. పరిస్థితి చాలా తీవ్రంగా, ఉద్రిక్తంగా ఉంది. సమస్య కూడా జెన్యూయన్ సమస్య. కాబట్టి వీటి విషయములో మెడికల్ డిపార్టుమెంటు ఈ మల్టీ పర్పస్ సూపర్ వైజర్స్ పోస్టులను, ఖాళీలు వున్న వాటిని ప్రమోషన్ ద్వారా భర్తీచేయవలసిన ప్రొసీజర్ ఏదయితే ఉందో అది చేయకపోవడం వల్ల హెల్త్ అసిస్టెంట్స్‌లో చాలా మంది ఈ పోస్టులకు అర్హతలు ఉన్నావారు రిటైర్ అయ్యే పరిస్థితి వుంది. కొంతమంది రిటైర్ అవుతూ ఉన్నారు. దయచేసి త్వరగా ఏక్షన్ తీసుకోండి. సుబ్బారావుగారు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. పరిస్థితి విషమించక ముందు చర్య తీసుకొని చక్కబరచాలని కోరుతున్నాను. మరి ఈ విషయములో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- నోట్ చేసుకొన్నాను. కన్సర్న్డ్ మినిస్టర్‌గారికి పాస్ ఆన్ చేస్తాను. వారు తగుచర్యతీసుకంటారు.

شری سید سجاد :۔ یہ مسئلہ بہت ہی اہم ہے۔ میں آپکی توسط سے ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ ملٹری لائین کے اندر ۸ مکانات کو جلاکر تباہ و برباد کر دیا گیا تھا۔ نوجوان لڑکیوں کی شادیوں کے جو جہیز تھے وہ بھی جلکر خاکستر ہو گئے تھے۔ ان افراد خاندان کے پاس پہننے کیلئے ایک کپڑا بھی باقی نہیں رہا تھا۔ میں اور ہمارے فلور لیڈر ابراہیم بن عبداللہ مسقطی صاحب ملکر چیف منسٹر کو بلاکر معائنہ کروانے لگائے تھے اسوقت چیف منسٹر صاحب نے ان جلے ہوئے گھروں میں جو تقریباً ۲۵ خاندان کے لوگ رہتے تھے انھیں فی کس ۲۰ ہزار روپیے دینے کا وعدہ کیا گیا تھا۔ ان لوگوں کو ایک کمیٹی ہال میں رکھا گیا ہے۔ ابھی ان لوگوں کو امداد نہیں دی گئی۔ ملٹری والے دیوار اٹھالے رہے ہیں جو ۸ مکانات جل گئے تھے ان لوگوں کے گھروں کا راستہ بند ہو گیا ہے۔ اب کوئی بھی اپنے مکان کو نہیں جاسکتا۔ اس تعلق سے ہم نے چیف منسٹر اور کلکٹر کی توجہ مبذول کرواتے رہے لیکن اس پر کوئی عمل نہیں ہو رہا ہے۔ ان گھروں میں جو کچھ بھی سامان تھا ملٹری والے وہ بھی سامان لینے نہیں دے رہے ہیں۔ ملٹری ملک اور یہاں کے عوام کے تحفظ کیلئے ہوتی ہے۔ چیف منسٹر صاحب نے معائنہ کے وقت کہا تھا کہ ملٹری کو شہری علاقہ سے دور رہنا چاہیئے۔ اس تعلق سے چیف منسٹر صاحب، ڈیفنس منسٹر صاحب سے بات کئے تھے لیکن اس پر عمل نہیں ہوا۔ ملٹری لائین کے واقعہ کے تعلق سے جو انکوائری کمیٹی قائم کی گئی تھی اسکی رپورٹ مکمل ہو چکی ہے اسی رپورٹ کو ایوان میں پیش کرنا چاہیئے۔ اس واقعہ کے تعلق سے ہم سب ملکر ایک ۳۰۴ دیئے تھے لیکن وہ آج تک بحث کیلئے نہیں آیا۔ اسپیکر صاحب آپ ہمارے مسائل کو ٹالنا چاہتے ہیں۔

مسٹر اسپیکر :۔ آپ کو اندر نہیں ڈالتا اور باہر بھی نہیں ڈالتا۔ آپ بیٹھیے۔ منسٹر صاحب کا جواب سنیئے۔

شری سید سجاد :۔ ہم لوگ اس تعلق سے ۳۰۴ کے تحت نوٹس دیئے تھے۔ وہ بھی بحث کیلئے نہیں آئی۔ جن لوگوں کے مکانات جلکر راکھ ہو گئے ہیں وہ لوگ بے انتہا پریشان ہیں۔ ان لوگوں کے رہنے کیلئے کوئی گھر نہیں ہے۔ کلکٹر صاحب سے بار بار نمائندگی کیئے ہیں۔

مسٹر اسپیکر :۔ ٹھیک ہے آپ بیٹھ جائیے۔

شری سید سجاد :۔ ۸ مکانات کو جلاکر تباہ و برباد کر دیئے ہیں۔ ملٹری والے ہمارے ملک اور ہندوستانی عوام کی رکشا

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, పిల్లల భవిష్యత్తు మానవతా దృక్పథంతో నేను మంత్రిగారిని కోరుతున్నాను· ఇదివరకే సెలక్షన్ అయిపోయింది· 28 ఏజి లిమిట్ వేయండి కనీసం డి·జి·పి·తో మాట్లాడండి· కనీసం ఎస్యూరెన్స్ అయినా ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- తగుచర్య అంటే అన్నీ ఇన్క్లూడ్ అయినాయని నేను అనుకొంటున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా····

**Mr. Speaker:- He will take necessary action.** తగుచర్య తీసుకుంటాను అన్నప్పుడు ఊరుకోవాలి· నోటిఫికేషన్ రాకముందు చూసుకోరా? తగుచర్య తీసుకుంటాను అంటే ఇట్ ఇన్క్లూడ్స్····

(ఇంటరప్షన్స్)

తగుచర్య నిర్వచనం – ఏది న్యాయమో, ఏది అన్యాయమో చూసి ఏక్షన్ తీసుకుంటారు·

(ఇంటరప్షన్స్)

తగు చర్య తీసుకోమని చెపుతాను·

శ్రీ ఎ· ధర్మారావు:- స్పీకర్‌గారు కూడా ఆదేశం ఇచ్చారు తగు చర్యతీసుకోమని· తీసుకుంటాము·

శ్రీ ఎమ్· ఓంకార్:- ఇది మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటుకి సంబంధించినది· మన మినిస్టర్‌గారు లేరు· హోమ్ మినిస్టరుగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి తెలియచేయండని· ఇప్పుడు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటులో మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్స్ ప్రమోషన్‌ల సమస్య· హెల్త్ అసిస్టెంట్‌లను మల్టీ పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్స్‌గా హెల్త్ ఇనస్పెక్టర్స్‌గా ప్రమోట్ చేసే సమస్య· ఇది రాజమండ్రిలో చాలా తీవ్రమైనటువంటి సమస్యగా వచ్చింది· అదే రకంగా గుంటూరు జిల్లాలో కూడా తీవ్రమైన సమస్య క్రింద వచ్చింది· ఒక్క రాజమండ్రి సర్కిల్‌లోనే 150 పోస్టులు రెండు సంవత్సరాలనుంచి ఖాళీగా వున్నాయి· ప్రమోట్ చేయకుండా ఆపుతున్నారు· వారు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కి వెడితే గవర్నమెంటు ప్లీడరు స్వయంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్‌కి తెలిపారు· అయ్యా, వెంటనే భర్తీచేయండని· గవర్నమెంటు ప్లీడర్ 4·10·93న వ్రాశారు· గుంటూరు జిల్లా వారు కూడా వెడితే 3·11·93న అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చారు ఈ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌కి వెంటనే వీటిని భర్తీచేయండని· ఇంతవరకు ప్రమోట్ చేయలేదు· దీని ఫలితంగా ఇప్పుడు ఇ· సుబ్బారావుగారు గుంటూరు జిల్లాలో అమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు· బహుశా ఈవేళ్టికి

کرنیوالے ہوتے ہیں ۔ ان غریب لوگوں کو جن کے گھر جل گئے ہیں انھیں گورنمنٹ کو چاہئیے کہ کوئی بھی گورنمنٹ کوارٹرس ان لوگوں کو الاٹ کریں۔

مسٹر اسپیکر :- منسٹر صاحب کا جواب سنئیے۔

శ్రీ ఎ· ధర్మారావు:- సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను· గవర్నమెంటు కీన్ ఇంటరెస్ట్ తీసుకుంటోంది ఆ మేటర్‌లో·

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికుల సమస్య గురించి ఈ శాసనసభలో మీరు 304 అడ్మిట్ చేశారు, క్షుణంగా చర్చించాము· ఇంతవరకు కనీసం ప్రభుత్వం ఒక్క చర్యతీసుకోలేదు· ఆరు వేల కార్మికులకు సంబంధించినది· అయిదుగురు చనిపోయారు, 122 మందికి గాయలు తగిలాయి· ఇంతకంటె ఇంపార్టెంట్ అయిన······

మిస్టర్ స్పీకర్:- ఉండదు – అడిగిందే అడగండి·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- నేను మీద్వారా హోమ్ మినిస్టర్‌గారికి మనవి చేస్తున్నాను· ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు· అన్‌కండిషనల్‌గా మిల్లు తెరిపిస్తామని చెప్పి ఎస్యూరెన్స్ ఇచ్చారు· మీరు ఉన్నారు· వారం రోజులలో అన్ని కార్య క్రమాలు చేస్తానని చెప్పి ఆ రోజు లేబర్ మినిస్టర్‌గారు ఈ శాసనసభలో ప్రకటించారు· దానిని ఒకసారి నేను రీయిటరేట్ చేస్తున్నాను· ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా లేదు· ఇంతవరకు ఫ్యాక్టరీ తెరిపించలేదు· 60 కేసులు ఉన్నాయి మేనేజ్‌మెంట్ మీద వయొలేషన్ ఆఫ్ ఆక్ట్ అంటే, చట్టాలు ఉల్లంఘించారని చెప్పి· ప్రభుత్వం 60 కేసులు పెడితే మేనేజ్‌మెంట్ ఇంతవరకు చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటో చెప్పాలి· ప్రభుత్వం కాపాడుతోందని అను కోవాలి కదా····

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- ఏదో ఒకటి చెప్పమనండి·

Sri A. Dharma Rao:- I have noted, and take action.

శ్రీ కె· విద్యాధరరావు:- 304, జీరో అవర్ ప్రస్తావన గురించి కూడా కాదు· మంత్రిగారు మేనేజ్‌మెంట్‌ను, కార్మికులను జాయింట్ మీటింగుకి పిలిచారు· నాలుగు పర్యాయాలు పిలిచారు· మేనేజ్‌మెంట్ రావడంలేదు· దానివల్ల Government pleads helpless. Why does not this Government take action? The management and workers are to participate, but the management has not agreed to participate. Sir, you are also interested in the workers. Kindly direct the Government.

Mr. Speaker:- I request the Home Minister to take action.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రావిడెంట్ ఫండ్ పే చేయలేదని చెప్పారు. దానిమీద రెవిన్యూ రికవరీ ఆక్టు క్రింద వారి మీద ఏక్షన్ ఇనీషియేట్ చేయండి, అప్పుడయినా మీ కాళ్ల దగ్గరకు వస్తారు. ప్రభుత్వం చెపుతోంది మేము తెరిపిస్తామని, కాని మేనేజిమెంట్ వారు రావడం లేదు.

(ఇంటరప్షన్స్)

మీరు చెప్పండి. మీరు పిలిచినా వారు రావడం లేదు. ప్రావిడెంట్ ఫండ్ కట్టలేదని చెప్పారు. మీరు రెవిన్యూ రికవరీ ఆక్టు క్రింద వారిమీద కేసు ఇనీషియేట్ చేస్తారా, లేదా చెప్పండి. మీకు ఇంటరెస్టు లేదా? అదయినా చెప్పండి. ఇంటరెస్టు ఉన్నప్పుడు ఏక్షన్ తీసుకోడానికి ఎందుకు వెనుకాడుతున్నారు?

10.30 ఉ. మిస్టర్ స్పీకర్:- నేను ఇప్పుడు ఏమీ వినదలచుకోలేదు, ముందు మంత్రిగారు చెప్పేది వినాలి కదా?....

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అభిప్రాయాలు నోట్ చేసు కొన్నాను, గవర్నమెంట్ యాజ్ ఎట్ ఇట్.....

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో పోలీసుల యొక్క అమానుష దారుణ మారణకాండను గురించి ప్రత్యేకంగా మీకు చెప్పవలసిన అవసరం లేదు. ఈరోజు, నిన్న పత్రికలలో వచ్చిన వార్తలు చూస్తుంటే కరీంనగర్ జిల్లాలో గల కమలాపురం ఎస్.ఐ. రాజేందర్ అనే యువకుడిని.....

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారు చెప్పారు....

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- వారు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో పోలీసులయొక్క దారుణ రాక్షస హింసాకాండ ఎంతదూరం పోయిందో మీకు తెలుసు. దీనిపై వెంటనే హోం మినిస్టరుగారు స్పందించి....

మిస్టర్ స్పీకర్:- ఈ అంశాన్ని గురించి రాఘవరెడ్డిగారు చెపితే మంత్రిగారు చర్య తీసుకొంటున్నారు.....

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు కరీంనగర్ జిల్లాలో ఉన్నాయా?.... కరీంనగర్ జిల్లాలో పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారు మీరు.....

మిస్టర్ స్పీకర్:- ఇట్లా అయితే ఐ హేవ్ టు స్నాప్ ది మైక్. మంత్రిగారు చర్య తీసుకొంటానన్నారని చెప్పాను కదా?

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అక్కడ జనం బ్రతకలేని పరిస్థితి ఉంది, నేను ఒక అర్జీని పంపిస్తున్నాను.... మీద్వారా హోం మినిస్టరుగారికి పంపుతున్నాను....

